

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 6 | ఆగస్టు | 2025 | పేజీలు : 18


# ఢిల్లీకి చేరిన బీసీ నేతలు



42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రం పై ఒత్తిడి తెచ్చేలా

రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ

నేడు జంతర్ మంతర్ వద్ద ధర్నా

బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటమే

మంత్రి కొండా సురేఖ

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 05, మేజర్ న్యూస్:** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీ లో పోరుబాటకు రెడి కాగా ఉమ్మడి వరంగల్ కు చెందినబీసీ నేతలు ఢీల్లీకి చేరుకున్నారు. బీసీలకు అన్ని రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధనకు జరగుతున్న పోరాటానికి మంత్రి కొండా సురేఖ ఢీల్లీకి చేరుకున్నారు . బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటమేనని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. విద్య , ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించే మిగతా 2లో..

# అమ్మో.. మిర్చి



ఏజె న్సీలోని వెంకటాపురం వాజేడుమండలాలు నాణ్యమైన మిర్చి పంటకు ప్రసిద్ధి

వరుస నష్టాలు పెట్టుబడులు రాని వైనం

గతంలో పదివేల ఎకరాల్లో సాగు నేడు వెయ్యి ఎకరాల్లోపే

ప్రత్యామ్నాయంగా జామాయిల్, అరటి సాగుకు మొగ్గు

**వెంకటాపురంనూగూరు ఆగస్టు 5 సూర్యా మేజర్ న్యూస్ :** ఏజె న్సీలోని వెంకటాపురం వాజేడు మండలాలు నాణ్యమైన మిర్చి పంటకు ప్రసిద్ధి. ఇక్కడ పండే మిర్చి మార్కెట్లోకి వెళ్తే కనీసంగా రూ.500 నుంచి రూ.1000 అదనంగా వ్యాపారులు చెల్లిం చేవారు.మంచి దిగుబడి, ఆశాజనకంగా ధర, మిర్చి రైతాంగానికి లాభసాటిగా ఉండేది. నేడు మిగతా 2లో..

## ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకోని విద్యుత్ అధికారులు

శిథిలమైన స్తంభానికే ట్రాన్స్‌ఫార్మర్

నూతన స్తంభం ఏర్పాటు చేసిన.... అమర్చేందుకు కాలయాపన

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..?

2 లో





2 లో

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు

# వేగవంతం చేయాలి

కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

## ముందే హెచ్చరించినా పట్టించుకోలేదు



విద్యార్థినిల అస్వస్థతకు ప్రిన్సిపల్ బాధ్యత వహించాలి

విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు

పాఠశాలలో మెనూ, శుభ్రత పాటించడం లేదు

కాలం చెల్లిన వంట సామాగ్రి బూజుపట్టిన కూరగాయలు వాడుతున్నారు

అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి

కొరికిశాల కస్తూర్బా పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

అస్వస్థతకు గురైన విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితులపై ఆరా

2 లో

## కాళేశ్వరం తెలంగాణ జీవధార, ప్రాణధార

కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రపూరిత వైఖరి

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

8 లో



# ఢిల్లీకి చేరిన బీసీ నేతలు

మొదటి పేజీ తరువాయి..

బిల్లులతో పాటు పంచాయతీ రాజ్ చట్ట సవరణ కు తెచ్చిన అర్డినెన్స్ బిల్లు కూడా రాష్ట్ర పతి వద్ద పెండింగ్ లో ఉండటంతో వాటి ఆమోదం కోసం కేంద్రం పై ఒత్తిడి తెచ్చేందుకు ఇప్పటికే ఢీల్లీకి చేరుకొని నిరసన కార్యక్రమంలోపాల్గొంటున్నట్లు నేతలు తెలిపారు.

### నేడు జంతర్ మంతర్ వద్ద ధర్నా...

నేడు ప్రజా ప్రతినిధులందరితో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టను న్నట్లు నేతలు తెలిపారు. 7న సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే , ఎమ్మెల్సీలతో పాటు ప్రజాప్రతినిధులు రాష్ట్ర పతి ని కలిసి బిల్లుల ఆమోదం కోసం వినతి పత్రం అందించాలని నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొంటు న్నట్లు చెప్పారు.

## ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకోని విద్యుత్ అధికారులు

మల్హర్, ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల లోని సుంకరి పల్లె ఫ్రెండ్స్ గజానన మండపం మూల మలుపు వద్ద ఓ విద్యుత్ స్తంభం అత్యంత శిథిలమై ఒక వైపుకు ఒరిగి పోయి విద్యుత్ పోల్ కు క్రాక్స్ ఏర్పడి ఇనుప చువ్వలు తేలి ప్రమాదకరంగా ఉంది. గత ఏడాది ఆ పల్లె వాసులు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విరిగి శిథిలావస్థలో ఉన్న స్తంభం పక్కనే నూతన స్తంభం ఏర్పాటు చేసిన అధికా రులు ఏడాది గడుస్తున్నా పాత విద్యుత్ స్తంభానికి ఉన్న ట్రాన్స్ఫార్మర్ నూతన స్తంభానికి అమర్చేందుకు మాత్రం నిలువెత్తు నిర్లక్ష్యం వహి స్తున్నారు. ప్రమాదం జరిగినప్పుడే పట్టించుకుంటారా? అని సుంకరిపల్లె ప్రజలు విద్యుత్ అధికారుల పై మండిపడుతున్నారు. శిథిలమైన విద్యుత్ స్తంభాన్ని తొలిగించి నూతన స్తంభానికి అమర్చేందుకు విద్యుత్ అధికా రులు ఏడాది కాలంగా కుంటి సాకులు చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి అత్యంత ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలిగించి నూతన స్తంభానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైర్లు బిగించేందుకు అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఐ

## అమ్మో.. మిర్చి!



మొదటి పేజీ తరువాయి..

పరిస్థితులు మారాయి. ఒకప్పుడుదాదాపుగా పదివేల ఎకరాలకు పైగా మిర్చిని సాగు చేసేవారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతా వరణం అనుకూలించకపోవడం, పంటపై వైరస్ దాడులు, పెరిగిన పెట్టుబడి, గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. దీంతో మిర్చిసాగు అంటేనే రైతులు వెనుకంజ వేస్తు న్నారు. ఈ ఏడాది రెండు మండ లాల్లో వెయ్యి ఎకరాలలోపే మిర్చిసాగు జరిగే పరిస్థితి. ప్రత్యామ్నాయంగా జామా యిల్, అరటి, మొక్క జొన్న పంటలపై దృష్టి పెడు తున్నారు.

**అప్పుల ఊబిలో..** క్వింటా మిర్చి ధర 2020, 2021, 2022 సంవత్సరాల్లో రూ.15 వేలు నుంచి రూ.23 వేల వరకు పలకడంతో కొంత వరకు లాభార్జించారు. ఈ క్రమంలో అధికశాతం రైతులు మిర్చిసాగు వైపు ఆసక్తి చూపడంతో ఎకరం పొలం కౌలు రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు పెరిగింది. మరో వైపు పెట్టుబడులు పెరిగాయి. పంటపై నల్లి అనే వైరస్ దాడి, అతివృష్టి కారణంగా దిగుబడు లు తగ్గాయి. ఒకప్పుడు ఎకరానికి 30 క్వింటాళ్లు దిగుబడి రాగా గత రెండేళ్లుగా 20 క్వింటాళ్ల లోపే దిగుబడి వస్తోంది. దీనికి తోడు రెండేళ్లుగా ధర పతనమైంది. క్వింటా మిర్చి రూ.15 వేల నుంచి రూ.ఏడు వేలకు పడిపోయింది. కోత కూలీల ఖర్చు రాని పరిస్థితి నెలకొంది. గతేడాది 90 శాతం రైతులకు ఎకరానికి రూ.రెండు లక్షల కు పైగా నష్ట రావడంతో ఈ ఏడాది మిర్చి సాగుకు అమడదూరంలో ఉన్నారు.

### ప్రత్యామ్నాయంగా జామాయిల్, అరటి

మిర్చి సాగుతో నష్టపోతున్న రైతాంగం ప్రత్యామ్నాయ పంటల వైపు చూస్తున్నారు. ఈ ఏడాది 90 శాతం జామాయిల్ సాగు చేస్తున్నా రు. జామాయిల్ టన్ను ధర రూ.ఏడు వేల నుంచి రూ.7,500 వరకు పలుకుతోంది. తక్కువ శ్రమ, పెట్టుబడి, నికర లాభం వస్తుందనే ఆలో చనతో ఈ పంటవైపు ఆసక్తి చూపుతున్నారు.

# ముందే హెచ్చరించినా పట్టించుకోలేదు



భూపాలపల్లి రూరల్,/మొగుళ్లపల్లి ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య: తాము కొరికి శాల కస్తూర్బా గాంధీ పాఠశాలను గతవారం సందర్శించిన సమయంలోనే ఆహార పరిశుభ్రత లేదని మెనూ ప్రకారం భోజనం అందడం లేదని హెచ్చరించినా జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం వల్లే విద్యార్థినిలు విషాహారం తిని అస్వస్థతకు గురయ్యారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన మొగుళ్ళపల్లి మండ లం కొరికి శాల కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించి అస్వస్థతకు గురైన విద్యార్థినిలు ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మా ట్లాడుతూ ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు నాణ్యత లేని కూరగాయలు, ఫుడ్ తో విద్యార్థుల



ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని పురుగుల అన్నం తిని వాంతులు, విరేచనాలు, కడుపునొప్పితో దాదాపు 31 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏదైనా సమస్య ఉంటే నాకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వండని తన ఫోన్ నెంబర్ విద్యార్థినిలకు ఇచ్చారు. విద్యార్థులు తినే ఆహారాన్ని విషంగా మార్చేస్తున్నారనిఈ సంఘటన ఉదయ మే జరిగిందని కానీ ఈ విషయం బయటకు రాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నప్పటికి విద్యార్థుల పరిస్థితి విషమించటంతో మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చిట్యాల సామాజిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి వారికీ చికిత్స అందించడం జరిగిందన్నారు గత శుక్రవారం ఇదే కస్తూర్బా స్కూల్ సందర్శించడం జరిగిందని ఆ రోజు కుళ్ళిపోయిన కూరగాయలు, సొరకాయ లు ఇవన్నీ కూడా బాగాలేవని మెనూ ప్రకారం పెట్టాల్సిన ఫుడ్ పెట్టడం లేదని పప్పు ఒక చెంచా,ఉల్లిగడ్డ పులుసు చేసి పెట్టడం జరిగిందని చాలామంది విద్యార్థులు చాలా తక్కువ కూర తక్కువ కలుపుకుని తినడాన్ని తమ ప్రత్యక్షంగా చూసామని అన్నారు. ఇరిగేషన్ ఏఈ ఈ స్కూల్ కి స్పెషల్ ఆఫీసర్ గా ఇక్కడకు రావడం జరిగిందని, వారికీ విషయం చెప్పామని పరిస్థితి పై ముందే హెచ్చరించినా అధికార యంత్రాంగం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని గండ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రోజు విమర్శలు చేయడం వల్ల సమస్య నుంచి తప్పించుకోలేరని, ఈరోజు మీకు అర్థమైందా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న విద్యా వ్యవస్థ అదే విధంగా హెల్త్ డిపార్ట్మెంట్ రెండు కూడా నిర్లక్ష్య ధోరణి లో ఉన్నాయని. ఇక్కడ వంట వండే వాళ్ళలో ఏదో నిర్లక్ష్యం ఉందని చెప్పి ఇక్కడ ప్రిన్సిపాల్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని. వెంటనే ప్రిన్సిపాల్ సస్పెండ్ చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉందన్నారు.



# వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

హనుమకొండ, ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య: న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని మంగళవారం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బస్వరా జు సారయ్య తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని





కోరారు.ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆ భూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అందజేస్తుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధితో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటకం, వ్యాపారంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు

# కోట కాలువ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి

### రైతు సంఘం ఆధ్వర్యంలో కోటకాల్వ పరిశీలన

గోవిందరావుపేట, ఆగస్టు 5 (మేజర్ న్యూస్ సూర్య) : లక్నవరం చెరువు పరిధిలోని కోట కాలువ పూడికతీత పనులు వెంటనే చేపట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ఆదిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళ వారం తెలంగాణ రైతు సంఘం గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యం లో కోట కాలువ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది రెడ్డి మాట్లాడుతూ కోట కాలువ మొత్తం గడ్డి చెత్తాచెదారంతో నిండిపోయిందని అన్నారు. దీంతో రైతులు పొలాలకు సాగునీరు అందక ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాల్వ కింద సుమారు 2500 ఎకరాలు కాస్తులో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుం దని ఆరోపించారు. కాల్వ లోని పూడికతీత పనులు చేపట్టకపోవడంతో నీరు వృధాగా సల్లరలో డ్రాప్ పై నుండి నీరు వృధాగా పోతుందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా కాలువలను పట్టించుకోలేదని, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా రైతులకు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాలువలు మరమ్మత్తులు చేపడతామని హామీ ఇచ్చి విస్మరించారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కోట కాలువ పూడికతీత పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలం స్పందించకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు సోమ మల్లారెడ్డి పోదిల్లా చిట్టిబాబు, సప్పిడి ఆదిరెడ్డి, యానాల ధర్మారెడ్డి, కడారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు

### ప్రొసిడింగ్ కాపీలను అందచేసిన పరకాల ఎమ్మెల్యే

గీసుగొండ ఆగస్ట్ 05 మేజర్ న్యూస్ (సూర్య)మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో గ్రేటర్ వరంగల్ 16 డివిజన్ ధర్మారం కి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇంది రమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ కాపీలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ... పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారు ల ఎంపిక జరిగిందని ప్రలోభాల కు, పైరవీలకి తావు ఉండదు అని అన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని, ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు .పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవు తుంది, గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో కొండేటి కొమరారెడ్డి,16వ డివిజన్ అధ్యక్షులు దుపాకి సంతోష్,గోదాసి వీరేశం,నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గడపగడపకు ప్రచారం చేయాలి

### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్

వర్ధన్నపేట ఆగస్టు 5, మేజర్ న్యూస్ సూర్య: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి ప్రచారం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు. బీజేపీ మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో ఇంటింటికి బీజేపీ, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమాన్ని ఎస్సీ కొండేటి శ్రీధర్ ప్రారంభించి గడపగడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు సబ్సిడీలతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట మండల స్థానిక ఎన్నికల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, ఇల్లంద ఎంపీటీసీ ఒకటవ స్థానానికి ప్రభారి పెద్దూరి రాజకుమార్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చీపురు వెంకటస్వామి, సీనియర్ నాయకులు కొట్టూరి రవి, మల్లె పాక దూదయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు పెందోట మహంత్, బూత్ అధ్యక్షులు సంతోష్,తాటికాయల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.







## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ

గీసుగొండ ఆగస్ట్ 05 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని గొర్రెకుంటకు చెందిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి,కందుల ప్రభాకర్ రెడ్డి తల్లి కౌసల్య ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబాన్ని మంగళవారం ఉదయం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కౌసల్య మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నిమ్మగడ్డ వెంకన్న,గోలి రాజయ్య,దొంగల రమేష్,గజ్జి రాజు,పాలకుర్తి శ్రీకాంత్,డివిజన్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పాలెం వాగు దాటుతుండగా బోల్తా పడ్డ ట్రాక్టర్

### త్రుటిలో తప్పిన ప్రమాదం



వెంకటాపురం, నూగూరుఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలెం వాగు గోదావరి పాయ వద్ద మంగళ వారం ఉదయం ట్రాక్టర్ వాగు దాటి ఒడ్డెక్కే సమయంలో ట్రాక్టర్ బోల్తా కొట్టింది. లంకలలో దుక్కులు దున్నేందుకు రైతులు లోతు తక్కువగా ఉన్న పాలెం లో గొర్రు తగిలించుకొని ఒడ్డెక్కే సమయంలో బోల్తా కొట్టింది. డ్రైవరు మరొకరు ప్రక్కకు దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. ఇసుకలో కూరుకుపోయిన ట్రాక్టర్ ను జెసిబి ద్వారా తీయడం జరిగింది..

## కన్నులపండుగగా కనువిందు చేయబోతున్న బోనాలు

### సర్వంసిద్ధం చేసిన ఆలయ ఏర్పాట్లు: పంచాయతీ కార్యదర్శి వేద రాజేష్



నెల్లికుదురు ఆగస్టు5మేజర్ న్యూస్(సూర్య): కన్నుల పండుగగాబోనాలు కనువిందు చేయబోతున్నాయని,బోనాల పండుగకు ఆలయంలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని గ్రామపంచాయతీ కార్యదర్శి వేద రాజేష్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయఅభివృద్ధి కమిటీ సభ్యులుగ్రామపంచాయతీకార్యదర్శి పర్యవేక్షణలోఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు సిద్ధంచేశారు. అనంతరం వారు మాట్లాడుతూప్రతి ఏడాది లాగానే శ్రావణమాసంలోనిర్వహించే ముత్యాల మ్మ బోనాలుఅంగరంగ వైభవంగా జరగనున్నాయనిఅన్నారు .ఆలయ అలం కరణ విద్యుత్ లైట్లతో ఏర్పాటు చేశామని,ఆలయానికి వచ్చేరోడ్లు మరమ్మ తులు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోకారోబార్లు నల్లబెల్లి రవి, సుధాగాని రమేష్,ఆకుల వెంకన్న,సలుగు శ్రీనివాస్,నాగరాజు వీరేష్,మద్ది వెంకన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదల ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు

# అధికారులు సమాయత్తం కావాలి

రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ)

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్

ములుగు జిల్లా కలెక్టర్, ఐటి డిఏపిఓ తో కలసి

ములుగు జిల్లా లో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన

ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో స్పెషల్ సీఎస్ సమీక్ష

అధికారులతో కలిసి సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను

క్షేత్ర స్థాయిలో పరిశీలించిన స్పెషల్ సీఎస్

ఏటూరునాగారం. ఆగస్టు 5. మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయాత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఏటూర్ నాగారం ఐ టి డి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐ టి డి ఏ పి. ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి ఓ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు



అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అరవింద్ కుమార్ అధికారులను హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వ యంతో చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటి



కప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు.జిలా ఆధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్ మాట్లాడుతూ ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను చేసుకొన్నచో సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర



సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలతో సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టుటకు అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లుతెలిపారు.భారీ వర్షాలు కురిసే క్రమం లో ప్రజలను సురక్షితం గా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లుతెలిపారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ, వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారు.ఈ సందర్భంగా పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఐ టి డి ఏ కార్యాలయం లో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, వర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు.అంతకముందు కన్నాయి గూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ నురాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, పంచాయితీ రాజ్ , అగ్నిమాపక , ఆర్ డబ్లు ఎస్, అగ్రికల్చర్, సివిల్ సప్లై, విద్యుత్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## పైడిపల్లి రెండు పడక గదులను పరిశీలించిన కమిషనర్ చాహత్ బాజ్ పాయి





వరంగల్ టౌన్, ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య:వరంగల్ పట్టణం లోని మూడవ డివిజన్ పైడిపల్లిలో రెండు పడక గదుల భవన సముదా యాన్ని బల్దియా కమిష నర్ చాహత్ బాజ్ పాయి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ లో ఆర్ అండ్ బి అధికారులచే చేపడుతున్న ఎలక్ట్రికల్ పనులను పరిశీలించారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్మించిన అంతర్గత రోడ్లను కమిషనర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ వెంట డి ఈ సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా త్వరితగతిన రీ సర్వే నిర్వహించాలి

రీ సర్వే కు రైతులు సహకరించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

వెంకటాపురంనూగూరు ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం రెవిన్యూ గ్రామం నూగురు(జి) పైలట్ ప్రాజెక్ట్ (రీ-సర్వే) కింద భూ సరిహద్దుల సమగ్ర సర్వేపై నిర్వహిస్తున్న సర్వేను మంగళవారంజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా రీ సర్వే పై జరుగుతున్న సరిహద్దులు గుర్తింపు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయార్ రాజ నరసయ్య , సర్వేయర్ వీరస్వామి కలెక్టర్ కు





వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూగురు(జి)గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ-సర్వే)కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. సర్వే ఏజెన్సీ పహనీ లో వివరాలు, పట్టదారుల వివరాలు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ఫీల్ రిజిస్టర్, నక్షా రూపొందించనున్నారని తెలిపారు. సర్వే లో ఎటువంటి పొరపాటు జరగకుండా, రీ సర్వే నిర్వహించాలని నిష్పక్ష పతంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు రీ సర్వే కు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వెంకటాపురం తహసిల్దార్ వేణు గోపాల్, సర్వే ఏజెన్సీ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉంది

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**మధ్యాహ్న భోజన వంటల్లో కూరగాయల నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**పిల్లల విద్య అభ్యసనంలో ఏఐ టెక్నాలజీ ఉపయోగించి పిల్లలకు విద్యా బోధన అందించాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



ఖానాపూర్ , ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య: రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. మంగళవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఖానాపూర్ మండలం బుధరావుపేట పిఏసిఎస్ , జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్, ఎం జె పిఏ నెక్కొండ ను ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పిఏసిఎస్ బుధరావుపేట ఆకస్మికంగా సందర్శించి రైతులతో కలెక్టర్ నేరుగా సంభాషించి, అధైర్య పడకూడదని సరిపడనంత యూరియా నిలువలు జిల్లాలో ఉన్నాయని, ప్రతి ఒక్క రైతుకు యూరియా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. పిఏసిఎస్ లో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి ఫోన్ పే ద్వారా రైతులకు యూరియా సరఫరా చేయాల్సిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతుల తాకిడి ఎక్కువగా ఉన్నందున బుధరావుపేటలో పిఏసిఎస్ సెంటర్ ను ఏర్పాటు చేయవలసిందిగా జేడి అగ్రికల్చర్ అనురాధ కు పలు సూచనలు చేశారు. ఏరువాక సాగు బడి పంటల ఆరోగ్య దీపిక కార్డును ప్రతి ఒక్క రైతుకు అందించాలని ఆ కార్డు తో పిఏ సిఎస్ సెంటర్స్ కి రావలసిందిగా జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. ప్రతి రైతు ఎకరానికి ఎంత యూరియా వాడాలి అనేది ఈ కార్డు ద్వారా వ్యవసాయ శాస్త్రజ్ఞులకు వారు క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ఈ కార్డును చూపించి వారి పంట వివరాలను తెలుసుకొని ఏ ఏ జాగ్రత్తలు పాటించాల్సిందిగా శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లలకు సబ్జెక్టు మీద ఎలాంటి పట్టు ఉందో అని స్వయంగా పిల్లలకు ఇంగ్లీషు,హిందీ పాఠ్యాంశాలను చదివించారు. 9వ తరగతి పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. హిందీ సబ్జెక్టులో కొంచెం పిల్లలకి అర్థం అయ్యేలా బోధించాలని హిందీ టీచర్ ను ఆదేశించారు. క్లాస్ రూమ్ లో డిజిటల్ ప్యానెల్ , కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న కంప్యూ టర్లు నిరుపయోగంగా ఉన్నందుకు ల్యాబ్ ఇంచార్జ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజిటల్ ప్యానెల్, కంప్యూటర్స్ లను రిపేరు చేయించాలని తెలిపారు. మిడ్ డే మీల్స్ భోజనశాలను , స్టోర్ రూమ్ ను పరిశీలించి నాణ్యత లేని బియ్యాన్ని వాడకూడదని, తాజా కూరగాయలు వాడాలని ఇంచార్జ్ ను ఆదేశించారు. నాణ్యతతో రుచికరమైన భోజనం చేయడంతో పాటు వంటల్లో కారం తగ్గించాలని వంట మనుషులను ఆదేశించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి పిల్లలతో వారి స్కూల్ గురించి విద్యాబోధన,రోజువారీగా భోజనం ఎలా ఉంటుంది అనే అంశంపై పిల్లలతో మాట్లాడి తెలుసుకున్నారు.అనంతరం మహాత్మ జ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల కనీస అవసరాలు, భోజన శాలను పరిశీలించి భోజనంలో అధిక కారాన్ని వేస్తున్నందున కుక్ ను మందలించి కారం తగ్గించాలని , కారం ఎంతవేయలో తూకం వేసి హాస్టల్ ఇంచార్జ్ కి సుంచించారు. స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించారు. కంప్లైంట్ డార్మెంటరీకి దగ్గరలో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ సైన్స్ పట్ల వారికి ఉన్న అవగాహన వారి మాటల్లో తెలుసుకున్నారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం విషయంలో కావచ్చు విద్యాబోధన విషయంలో గానీ ఏ విధమైన సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్ దేనని, పిల్లల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ జయశ్రీ కిసూచించారు. కూరగాయల స్టోరేజ్ రూమ్ ను పరిశీలించి కుళ్లిపోయిన టమాటా బీట్రూట్ ను సరఫరా చేసినా కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ సరఫరా చేసే నిత్యావసరాలైన కూరగాయలు,పప్పు దినుసులు పాలునాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరఫరా చేస్తున్నారా లేదా అనేది పాఠశాల యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి అగ్రికల్చర్ అనురాధ, ఖానాపూర్ తహసిల్దార్ రమేష్ , ఏ వో శ్రీనివాస్ తదితరులు వారి వెంట ఉన్నారు.





## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

భీమదేవరపల్లి (ఎల్కతుర్తి), ఆగస్టు 05(మేజర్ న్యూస్ సూర్య): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అదేవిధంగా ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు చేపట్టాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఓపి రిజిస్టర్, ఔషధాల ఇండెంట్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, ఫార్మసీ నిర్వహణ, టీ హబ్ కు పంపించే ల్యాబ్ శాంపిల్స్ నిర్వహణకు సంబంధించిన విషయాలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను వైద్యాధికారి, వైద్య సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే సమావేశంలో పాల్గొని, ఆశా కార్యకర్తలతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం పిల్లలను మానిటరింగ్ చేస్తున్న తీరును పరిశీలించి,పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వంద శాతం ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. శ్రీనాథ్, హెల్త్ సూపర్వైజర్ రామచంద్ర, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

**రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్**

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ**

ఏటూరునాగారం ఆగష్టు 5 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సూచించారు.మంగళవారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ను స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసిమధ్యాహ్నం భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల పఠనా సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ రోజు ఉదయం ఏం టిఫిన్ చేశారు, మంచిగా ఉందా అంటూ విద్యార్థుల ను అడిగారు. బావుందని చెప్పడంతో ఇలానే నాణ్యత పాటించాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రావొద్దని సూచించారు. అనంతరం స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి వై టి సి లో భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న నీటి వరదలకు అత్యవసరంగా సహాయక చర్యలు అందించుటకు సిద్ధంగా ఉన్న 25 మంది ఏన్ డి ఆర్ ఎఫ్ బృందం ఉపయోగించు పరికరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంతరావు, డి డి పోచం, మండల ప్రత్యేక అధికారి రాంపతి, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.









## గురుకులాలు, వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తనిఖీలు చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆగస్టు 0 5 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ప్రత్యేక అధికారులు తరచుగా తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాల్లో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్ నిర్వహణపై ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం అన్ని మండలాలకు జిల్లా స్థాయి స్పెషల్ అధికారులను నియమించామని, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.విద్యార్థుల శ్రేయస్సు, భద్రత, శిక్షణా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు వసతి గృహాలు మరియు పాఠశాలల నిర్వహణ పట్ల నిత్యమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు పోషకాహార భోజనాలు, పరిశుభ్రత, విద్యా సామగ్రి, మరియు మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యా రంగాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటూ ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు అనుగుణంగా ప్రతి అధికారి తమ బాధ్యతను నిష్ఠతో నిర్వర్తించాలని అన్నారు. అధికారులు తరచుగా పాఠశాలలు సందర్శించి అక్కడి విద్యా, భద్రతా, మౌలిక వసతులైన త్రాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరాలను సమీక్షించాలని సూచించారు. గురుకుల పాఠశాలలు, హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.స్ఫూర్తి కార్యక్రమం, అధికారుల తరచుగా ప్రభుత్వ విద్యా సంస్థల తనిఖీల వల్ల వసతి గృహాలు, పాఠశాలల నిర్వహణలో గణనీయమైన మార్పు వచ్చిందని కలెక్టర్ అన్నారు. తహసీల్దారులు, ఎంపీడీవోలు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో వసతి గృహాలలో తనిఖీలు నిర్వహిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు వెంటనే స్పందించాలన్నారు. ఈ చర్యల ద్వారా జిల్లాలో విద్యా ప్రమాణాలు పెరిగి, విద్యార్థుల అభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## స్కానింగ్ సెంటర్లు ఉన్న ఆస్పత్రులలో కచితంగా నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 0 5 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ మార్గదర్శకాలు, నియమ నిబంధనలు స్కానింగ్ సెంటర్లు ఉన్న అన్నీ ఆసుపత్రులలో కచ్చితంగా పాటించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా లో లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం అమలులో భాగంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఈ చట్టం పరిధిలో రిజిస్టర్ అయిన సెంటర్స్ పై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్ట విరుద్ధమని, చట్టప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులలో ప్రభుత్వం నియమ నిబంధనలు కచ్చితంగా పాటించేలా చూడాలన్నారు. లింగ నిర్ధారణ జరిపే వారి గురించి,చట్ట విరుద్ధంగా అబార్షన్లు నిర్వహించే వారి గురించిన సమాచారాన్ని తెలియజేసేందుకు సంబంధిత ఫోన్ నెంబర్ 6300030940 ను క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి ఆశా కార్యకర్త, అంగన్వాడి కార్యకర్తలకు తెలియజేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం అనే వివరాలను తెలియజేసే పోస్టర్లు ప్రదర్శించాలన్నారు.ప్రజలకు ముఖ్యంగా అప్పటికే ఆడపిల్ల కలిగి ఉన్న దంపతులకు లింగ సమానత్వం పై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ చేయాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే మాట్లాడుతూ లీగల్ వాలంటీర్ల ద్వారా లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, వైద్య ఆరోగ్య శాఖకు సహకరిస్తామన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా లింగ నిష్పత్తి తగ్గడానికి కారణాలను విశ్లేషిస్తూ దానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా తనిఖీలు చేసి 8 సెంటర్లకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జయంతి,, ఏసిపి నరసింహారావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ మల్లయ్య, బన్ను ఆరోగ్య సేవల సొసైటీ ప్రతినిధి నీతి, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ మంజుల, డెమో అశోక్ రెడ్డి, గణాంక అధికారి ప్రసన్నకుమార్, కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల నీటితో వర్ధన్నపేట కోనారెడ్డి చెరువును నింపాలి

### బిజెపి జిల్లా కార్యదర్శి కుందూరు మహేందర్ రెడ్డి

వర్ధన్నపేట ఆగస్టు 5, మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండల కేంద్రంలోని కోనారెడ్డి చెరువును దేవాదుల ప్రాజెక్టు నీటితో నింపాలని భారతీయ



జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి. జిల్లా కార్యదర్శి జడ సతీష్. కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోనారెడ్డి చెరువును దేవాదుల నీటితో నింపాలని బిజెపి ఆధ్వర్యంలో కట్ర్యాల గ్రామంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ కూడా మద్దతు పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు చొరవ తీసుకొని రైతన్నలకు సాగునీరు అందించే అతిపెద్ద చెరువు అయినా కోనారెడ్డి చెరువును దేవాదుల ప్రాజెక్టు నీటి ద్వారా నింపడం వలన 25 ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. సరైన వర్షాలు కురువక రైతులు ఆందోళన చెందుతున్నారని రైతులకు భరోసా కల్పించేందుకు ఎమ్మెల్యే ముందుకు వచ్చి దేవతల ప్రాజెక్టు ద్వారా కోనారెడ్డి చెరువును నీటితో సస్యశ్యామలం చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం దేవాదుల నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించి నీటి కోసం పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పింగిలి



రాజేందర్ రెడ్డి . కడారి గూడెం మాజీ సర్పంచ్ మంద సతీష్. కంజర్ల రంజిత్ మరియు రైతులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలి**

**నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**విద్యార్థుల పేర్లు గోప్యంగా ఉంచుతాం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కొరికి శాల కస్తూర్బా పాఠశాల ఆకస్మికతనికి**

**వంట మనుషుల సస్పెన్షన్ ఎస్ఓకు షోకాజ్ నోటీస్ జారీ**

**విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్**



భూపాలపల్లి రూరల్/ మొగుళ్లపల్లి ఆగస్టు 04 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థుల విషయంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం 31 మంది విద్యార్థులు విషాహారం తిని అస్వస్థతకు గురికాగా మంగళవారం మొగుళ్లపల్లి మండలం కొరికిశాల కస్తూర్బా గాంధీ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు పురుగులుపడిన అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన నలుగురు వంటమనుషులు ఉమాదేవి, రజిత, సరిత, లక్ష్మిలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కొత్తగా నియమితులైన వంట మనుషులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా వంట చేయాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యతకు కట్టుబడాలని, పాడైన బియ్యం, సరుకులు వినియోగించొద్దని ఈ సందర్భంగా ఆదేశించారు జిల్లాలోని 62 సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు వారి సమస్యలను తెలియచేయడానికి వీలుగా ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుల బాక్స్ కు తాళం వేయాలని విద్యార్థులు తమ సమస్యలను ఆ పెట్టెల్లో స్వేచ్ఛగా వ్రాసి వేయాలని, ప్రతి వారం వాటిని తెరచి సమస్యలు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే విద్యా శాఖ కార్యాలయంలో 9949194492, 9000996933, 9441924901 కంట్రోల్ రూము నంబర్లు ఏర్పాటు చేయాలని ఈ నంబర్లకు నేరుగా కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. అందిన సమాచారం



గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అల్పాహారంలో పురుగుపడిన ఘటనపై ఎస్ ఓ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఈఓ ను ఆదేశించారు. 8, 9, 10వ తరగతులను పరిశీలించి విద్యార్థులతో ఆహార నాణ్యత అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాఠాలు చదివించి వారి ప్రతిభను అభినందించారు. ఇంకా మెరుగయ్యేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థిని పూజశ్రీ భవిష్యత్తులో తాను ఐపీఎస్ అధికారిని కావాలన్న ఆకాంక్షను వెల్లడించగా, కలెక్టర్ అభినందిస్తూ లక్ష్యాన్ని



నిర్దేశించుకుని బాగా చదవాలని, అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించగలమని ప్రోత్సహించారు. అంతకు ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో విడివిడిగా సమావేశం నిర్వహించి మీ పిల్లలు బాగా చదుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక అధికారులు ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేశామని, ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మెరుగయ్యే వరకు ఆరోగ్య శిబిరం కొనసాగాలని అన్నారు. ఆరోగ్య శిబిరం లో అత్యవసర మందులు పరిశీలించారు. ఇంటికి వెళ్లిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ని వాకబు చేయాలని కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఇంఛార్జి వైద్యాధికారి డా శ్రీదేవి, తహసీల్దార్ సునీతా, ఎంపిడిఓ సురేందర్ తదితరులు. పాల్గొన్నారు.



## రెసిడెన్షియల్ హై స్కూల్స్ లలో డైట్ పర్చేస్ పై

# వీడియో కాన్ఫరెన్స్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 5,మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాదు నుండి రాష్ట్రంలోని అన్ని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హై స్కూల్స్ లలో డైట్ పర్చేస్ కమిటీ సమావేశం తీసుకోవలసిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర సెక్రెటరీ అలుగు వర్షిని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా నుండి ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సాంఘిక సంక్షేమ మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, నరసింహస్వామి, శ్రీనివాస్, దేశీ రామ్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ఇన్చార్జి వెల్ఫేర్ అధికారిని శిరీష, ఈడబ్ల్యూఐసి అరుణ్ కుమార్ , సంబంధిత హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్చేస్ కమిటీ ద్వారా కొనుగోలు చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన వివరించారు.





**నిర్దేశిత మార్గదర్శకాలు పాటిస్తేనే**

## భవన నిర్మాణ అనుమతులు

**కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

కాశిబుగ్గ, ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య: భవన నిర్మాణాల్లో నిర్దేశిత మార్గదర్శకాలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం నగర పరిధిలోని కాకతీయ కాలనీ ఫేజ్ –2, కాశీబుగ్గ, డాక్టర్స్ కాలనీ ప్రాంతాల్లో కమిషనర్ ప్రత్యక్షం గా భవన నిర్మాణ అనుమతుల కొరకై వచ్చిన దస్త్రాలను పరిశీలించి కొలతలు వేసి నిర్ధారణ జరిపి నమోదు చేసిన కొలతలు సమర్పించిన దస్త్రాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పైడిపల్లి లోని రెండు పడక గదుల సముదాయాన్ని కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ,ఏ సి పి రజిత, టి పీఓ ఏర్షాద్ , ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు ,డి ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## కాళేశ్వరం తెలంగాణ జీవధార, ప్రాణధార

హనుమకొండ, ఆగస్టు 05 ,మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వరం తెలంగాణ జీవధార ,ప్రాణధారని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బి ఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారంకాళేశ్వర కమిష్న రిపోర్ట్, ముఖ్యమంత్రి, మంత్రుల అసత్య ప్రకటనలపై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ తెలంగాణ భవన్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా... బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో లైవ్ టెలీకాస్ట్ చేయగా స్థానిక నేతలు వీక్షించారు.అనంతరం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమమే నీళ్లు నిధులు నియామకాలు ఎజెండాగా సాగిందన్నారు. 60 ఏండ్ల స్వరాష్ట్ర కలను 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. సాధించిన తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మల్చేందుకు కాళేశ్వరం సహా అనే సాగునీటి భారీ ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ హయాంలో నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. దేశంలోనే అత్యంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తైందని, తెలంగాణ సాగు, తాగు నీరు అవసరాలను తీర్చిందన్నారు.జలయజ్ఞం పేరిట ధనయజ్ఞంగా సాగునీటి ప్రాజెక్టులను మార్చిన అనుభవం ఉన్న కాంగ్రెస్ కాళేశ్వర ప్రాజెక్ట్ను సైతం అవినీతి మరకలు అంటించాలని చూస్తుందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రచారం ముమ్మాటికీ అబద్ధపు, అసత్యపు ప్రచారం మాత్రమే నని అన్నారు. కాంగ్రెస్ అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేసే ధైర్యం లేక కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ రోజుకో కమిషన్, విచారణ, ఎంక్వైరీ పేరుతో ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తుందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేసీఆర్ పై బురద చల్లే ప్రయత్నం, కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని తెలిపారు.కాంగ్రెస్ తీరును ప్రజాక్షేత్రంలోనే ఎండగడతామన్నారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, సుధీర్ కుమార్, మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**వర్షాకాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలి**

**వైద్యులు అప్రమత్తం గా ఉండాలి**

**యూరియా అమ్మకం సజావుగా సాగాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 05, మేజర్ న్యూస్ సూర్య: పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం ఘనపూర్ లోని తెలంగాణ సాంఘిక ఆశ్రమ పాఠశాల హాస్టల్ ను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్లో సానిటేషన్ నిర్వహణ,అలాగే వంటగదిని పరిశీలించారు. వర్షాకాల నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వర్షపు నీరు ఎక్కడ ఆగకుండా చూడాలన్నారు.పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని తెలిపారు. వంటగదిని పరిశీలిస్తూ వంటకు ఉపయోగించే ప్రతి వస్తువు నాణ్యతతో ఉండాలని, తాజా కూరగాయలను మాత్రమే వాడాలని తెలిపారు.మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు.వంట కి ముందు, ఆ తరువాత కూడా వంటగది ని నీట్ గా కడిగి పెట్టి నీట్ గా పెట్టుకోవాలన్నారు .అనంతరం 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వంద శాతం ఉత్తీర్ణత





వచ్చేలా కష్ట పడాలని తెలిపారు. ఇబ్బంది గా ఉండే సబ్జెక్ట్ లా మీద మరింత ఫోకస్ పెట్టి చదవాలన్నారు .ఎలాంటి మొహమాటం లేకుండా అర్థం కానీ పాఠాలను ఉపాధ్యాయులను అడిగి డౌట్స్ క్లియర్ చేసుకోవాలని తెలిపారు. కంప్యూటర్ క్లాస్ రూమ్ లో ఉన్న విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారు, ఎలా నేర్చుకుంటున్నారని కలెక్టర్ పరిశీలించారు అనంతరం సిహెచ్సి ని సందర్శించి ఓపి రిజిస్టర్ ను, సిబ్బంది రిజిస్టర్ ను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఓపి కొచ్చే ప్రతి పేషెంట్ కి మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా పరీక్షలు జరపాలన్నారు.ముందస్తుగా మెరుగైన వైద్యం అందించాలన్నారు.ఇన్ పెషేంట్ వార్డ్ ను సందర్శించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా, మందులు సమయానికి ఇస్తున్నారా అని పెషేంట్ లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంనీ (పి ఏ సి ఎస్) తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఒకే రైతు గనుక రిపీటెడ్ గా వచ్చినట్లయితే వారిని గుర్తించి డాక్యుమెంట్స్ పరిశీలించి వెరిఫై చేసిన తరువాతనే వారికి యూరియా ఇవ్వాల్సిందిగా సూచించారు. జిల్లాలో యూరియా సరిపడ ఉందని ఎక్కడ కూడా కొరత అనేది లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని, తహసీల్దార్,వైద్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**పెంబర్తి, వీర నారాయణపూర్ గ్రామాల్లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్**

హసన్ పర్తి, ఆగస్టు 5, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లాలో పైలట్ గ్రామాలైన హసన్ పర్తి మండలం పెంబర్తి లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి గురించి కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఇల్లు మొదలు పెట్టని, బేస్మెంట్ వరకు వచ్చి ఆగిన ఇండ్ల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టి ఆరు నెలలు అవుతుందని, ఇంకా ఇండ్ల నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడం సరైంది కాదన్నారు. నిర్మాణ పనులు వేగంగా సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం



రూ. 5 లక్షల ను మంజూరు చేస్తుందని, వివిధ దశలకు ప్రభుత్వం అందిస్తున్నందున లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన ఇండ్ల నిర్మాణ పనులు మరింత ముందుకు సాగాలని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు నిలిపివేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనులు ముందుకు సాగకపోతే వాటిని క్యాన్సిల్ చేసి తదుపరి జాబితాలోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామన్నారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, ఎల్కతుర్తి తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో రవి, ఇతర అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.







## మృతుల కుటుంబాలను పరామర్శ

చిట్యాల, ఆగస్టు 5 మేజర్ న్యూస్: మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పెండ్లి రవి ఇటీవల మృతి చెందాడు. మంగళవారం మృతుని కుటుంబం కి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొకిరాల మధు వంశీ కృష్ణ పరామర్శించి రవి చిత్రపటానికి పూలమాల వేసి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కంచు చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యుల ను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జి రవి, రాంబాబు, అల్లం రాజు, కొత్తపల్లి రాము, గోపగాని శివ కృష్ణ, గోల్కొండ మహేష్, ఎలగొండ చిరంజీవి, గోపగాని వెంకటేశ్వర్లు, నీరటి నారాయణ, నాగిరెడ్డి శంకర్, కంచు తిరుపతి, గౌరైటి ఓదెలు, గద్దల తిరుపతి, జన్నె జనార్ధన్, కలవేన ప్రవీణ్, నగరపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్స వాలు



చిట్యాల, ఆగస్టు 5 మేజర్ న్యూస్: మండలంలోని జూకల్ ఒకటవ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయప్రద పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలో భాగంగా గర్భవతి, బాలింతల, బరువు, ఎత్తు చూసి వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. గర్భవతి దశ నుండి పుట్టిన పిల్లలకి ముర్రుపాలు తాగించాలన్నారు. శిశువు ఆరోగ్యంపై తీసుకోవలసిన ఆహారం ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్ అరుణ, కరుణ, మమత, రజిత, సరిత, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజులు బీఆర్ఎస్ వే



**స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ హవా కొనసాగుతుంది**

**బరిలో నిలిచేందుకు జంకుతున్న కాంగ్రెస్ నాయకులు**

**కాళేశ్వరం నీటిలో కాంగ్రెస్ కొట్టుకుపోతుంది**

**కాళేశ్వరంపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలి**

**మాజీ ఎమ్మెల్యేలు చల్లా,పెద్ది,నన్నపనేని**

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను కార్యకర్తలతో కలిసి వీక్షించిన మాజీ ఎమ్మెల్యేలు**

గీసుగొండ ఆగస్ట్ 05 మేజర్ న్యూస్ (సూర్య): కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ఆ కాళేశ్వరం నీటిలోనే కొట్టుకుపోతదని మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి,పెద్ది సుదర్శన్ రెడ్డి,నన్నపనేని నరేందర్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని ఎస్ ఎస్ గార్డెన్స్ లో పరకాల, నర్సంపేట,వరంగల్ ఈస్ట్ నియోజకవర్గాల బిఆర్ఎస్ శ్రేణులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ భవనంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాలను ఎండగడుతూ ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకు ఏర్పాటుచేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను కార్యకర్తలతో కలిసి వీక్షించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యేలు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. కాళేశ్వరం అద్భుతమని,ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకం అన్నారు.ఆ ఘనత కెసిఆర్, హరీష్ రావు,పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ లో అసలు నిజాలు తెలిపారన్నారు.ఎన్ని కమిషన్లు వేసిన,ఎంత విచారణ చేసిన,ఎన్ని వందల పేజీల రిపోర్టులు బయటపెట్టిన,ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.60 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధ్యం కానీ పనిని,కేవలం మూడేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత కేసీఆర్ దేనన్నారు. తడారిన మడుల్లో నీళ్లు తడిపిన నాయకుడు కేసీఆర్ అని,అబద్ధపు పేజీలు బయటపెట్టిన నిజాన్ని చెరిపేయలేరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ప్రతి ఇంటి గడపను గోదావరి నీళ్లతో కడిగిన అపర భగీరథుడు కేసీఆర్ అని,కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రతి కార్యకర్త తిప్పికొట్టాల



న్నారు. బోగస్ హామీలతో ప్రజలను మోసంచేసి అధికారాలోకి వచ్చింది కాంగ్రెస్ అని,కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు.స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే బిసి రిజర్వేషన్లు అంటూ కొత్త డ్రామా ఆడుతున్నారని,స్థానిక సంస్థ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదని,420 హామీలు బోగస్ అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు.గ్రామాలలో తిరగలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకులు.ఎన్నికల్లో అభ్యర్థులు దొరకక ఇతర పార్టీ నాయకులతో బేరాలు చేస్తున్నారని అన్నారు.యువ నాయకులు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని,రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని తెలిపారు.కార్యక్రమంలో పరకాల,నర్సంపేట,వరంగల్ తూర్పు నియోజకవర్గాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పాల్గొన్నారు.కార్యక్రమంలో నర్సంపేట,గీసుగొండ, సంగెం జుజీ చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమరుల యాది తో కల్లు గీత కార్మికులహక్కుల కోసం పోరాటం

**రామాలయం గుడి నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ**

**బైక్ ర్యాలీ ని ప్రారంభించిన సోసైటీ**

**అధ్యక్షులు తాళ్లపల్లి నరేందర్ గౌడ్**

**గర్జించిన కల్లు గీత కార్మికులు**

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన గుండెబోయిన**

**రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**

ఏటూరునాగారం ఆగష్టు 5 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు తక్షణమే అమలుచేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజునకల్లు గీత అమరుల యాదిలో హక్కుల కై పోరాడుదాం అనే నినాదం తోఆగస్టు 18 న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ని పురస్కరించుకొని బైక్ ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమం సోసైటీ అధ్యక్షులు తాళ్లపల్లి నరేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం కు ముఖ్య అతి దిగా హాజరై మాట్లాడుతు కల్లు గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు కల్లు గీత అమరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన గీతసోసైటీ ల ను పునరుద్దరణ చేయాలనీ. పెండింగ్ లో ఉన్నా టాడి కార్పొరేషన్ మరియు ఎక్స్ గ్రేషియాలు విడుదల చేయాలనీ మెడికల్ బోర్డు సర్టిఫికెట్ లు సులభతరం చేయాలనీ వృత్తి పింఛన్ సైట్ తక్షణమే ఓపెన్ చేయాలనీ ఏటూరునాగారం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు చిక్క






అశోక్ గౌడ్ సంఘం మండల నాయకులు కునూరు అశోక్ గౌడ్, రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ గడ్డం రాజ మొగిలి గౌడ్, ఏడుకొండలు, గడ్డం వినయ్ గౌడ్,గడ్డం బిక్షపతి గౌడ్,రాజశేఖర్ గౌడ్, సదానందం గౌడ్,తాటి లచ్చులు గౌడ్, కనకసేన గౌడ్, మధు గౌడ్ ప్రభాకర్ గౌడ్, తడుక శ్రీధర్ గౌడ్ తో పాటు 60 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు

# మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం

ఏటూరునాగారం ఆగష్టు 5.మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలో మంగళవారం రోజున మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో 50,47 వ బూతులలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మండల ఇన్చార్జి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ గారు మాట్లాడుతూ బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను వివరిస్తూ కరపత్రాలు డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు నిధులు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది దానిలో భాగంగా ఉచిత రేషన్ బియ్యం , ఉజ్వల యోజనతో ఫ్రీ గ్యాస్ సిలిండర్ల, పంపిణీ ఉచిత మరుగుదొడ్ల నిర్మాణం , ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం కింద హర్వత గలవారికి రుణాలు అందించడం జరిగింది ,ప్రతి గ్రామ పంచాయతీకి స్మశాన వాటికలు , పల్లె ప్రకృతి వనాలు , ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు, ప్రతి గ్రామపంచాయతీకి పారిశుద్ధ ట్రాక్టర్లు , వాటర్ ట్యాంకరు , పీఎం కిసాన్ పథకం కింద హర్వత ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 మూడు విడుదలలో నేరుగా ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది అని





ఆయన ప్రజలకు ప్రచారంలో భాగంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోచ జిల్లా అధ్యక్షులు గం డేపల్లి సత్యం జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు మండల స్థానిక ఎన్నికల కన్వీనర్ గాడి చర్ల రాజశేఖర్ సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య మండల ప్రధాన కార్యదర్శిలు కందడి ఎలంధర్ రెడ్డి కర్ణ సంపత్ మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి దుర్గం దుర్గారావు జిల్లా మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి మహిళా మండల అధ్యక్షురాలు పలకగంగ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలుక పెళ్లి శ్రీను ఓబీసీ మండల అధ్యక్షులు కందకట్ల రమేష్ మండల కార్యదర్శులు నరాల రవి, ఎట్టి లక్ష్మయ్య మండల నాయకులు ఈర్సవడ్ల జగన్ మహిళ నాయకురాలు బాసాని సుగుణ,కంకణాల నిర్మల బీజేవైఎం నాయకులు కాట వంశీ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో అద్భుత ప్రతిభ కనబరిచిన మన్విత రెడ్డి

### డిఎం కార్డియాలజీ విభాగంలో ఎంపిక



గోవిందరావుపేట, ఆగస్టు 5 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర గిరిజన గ్రామానికి చెందిన మహిళ ఘనత సాధించింది. ఏజెన్సీ గ్రామమైనప్పటికీ చిన్నప్పటినుండి విద్యలో ప్రతిభ కనబరుస్తూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వైద్య విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి బియ్యం కార్డియాలజీలో ప్రవేశానికి అర్హత సాధించింది వివరాల్లోకి వెళితే. పసర గ్రామంలో వంగేటి వెంకటేశ్వర్లు జ్యోతి దంపతుల కుమార్తె మన్మిత రెడ్డి ప్రాథమిక విద్య ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు పసర గ్రామంలో చదివి 2007వ సంవత్సరంలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో ర్యాంక్ సంపాదించి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు జవహర్ నవోదయ విద్యాలయౌ మామనూరులో చదివిపదో తరగతిలో నూతనంగా ప్రవేశపెట్టిన 10/10 జిపిఏ సాధించి నవోదయ పాఠశాలలో టాపర్ గా నిలిచారు. ఇంటర్మీడియట్ హైదరాబాద్ లో నారాయణ కాలేజీలో చదివి 976 మార్కులు సాధించడం జరిగినది. 2014 లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎంసెట్ ఎగ్జామ్ లో 2200 ర్యాంకు సాధించి మొదటి ప్రయత్నంలోనే ఎంబిబిఎస్ సీటు సాధించడం జరిగినది. హైదరాబాదులోని మెడిసిటీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తి చేసి 2020 నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 5500 ర్యాంక్ తో మొదటి ప్రయత్నంలోనే ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో ఎండి పల్మనాలజీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీటు సంపాదించడం జరిగింది. 2024 సంవత్సరంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి దేశవ్యాప్తంగా జరిగిన నీట్ సూపర్



స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 4,800 ర్యాంకు సాధించి మొదటి ప్రయత్నంలోనే మహారాష్ట్రలోని డాక్టర్ ఉలాస్ పాటిల్ మెడికల్ కాలేజీలో సూపర్ స్పెషాలిటీ సీటు డిఎం కార్డియాలజీలో ఈ కాలేజీలోనే డాక్టర్ మన్మితారెడ్డి భర్త డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి యూరాలజిస్ట్ గా ప్రవేశం పొందడం వారిద్దరి ప్రతిభకు అర్థం పడుతుంది. చిన్న వయసులోనే వైద్య విద్యలో సూపర్ స్పెషాలిటీ సీటును సాధించడం చాలా అరుదు. బాల్యం నుండి చదువులో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ చిన్న వయసులోనే వైద్య విద్య లో సూపర్ స్పెషాలిటీ సీట్ సాధించిన డాక్టర్ మన్మితారెడ్డిని పలువురు గ్రామస్తులు, సహచరులు అభినందించినారు.

## మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



వర్ధన్నపేట ఆగస్టు 5, మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మండల ఇల్లంద గ్రామానికి చెందిన పోషలా సురేష్ తండ్రి పోషలా సారంగపాని ఇటీవల హార్ట్‌స్ట్రోక్ తో మరణించగా మంగళవారంవర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్ సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారితో వర్ధన్నపేట మండల స్థానిక ఎన్నికల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, ఇల్లంద ఎంపీటీసీ ఒకటవ స్థానానికి ప్రబారి పెద్దూరి రాజకుమార్, మాజీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చీపురు వెంకటస్వామి, సీనియర్ నాయకులు కొట్టూరి రవి, మల్లె పాక దూడయ్య, యువ మోర్చా మండల అధ్యక్షులు పెందోట మహంత్, బూత్ అధ్యక్షులు సంతోష్,తాటికాయల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

### బిఆర్ఎస్ ములుగు నియోజక వర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి



ములుగు టౌన్, ఆగస్ట్ 5, (మేజర్ న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టీచర్ల సమస్యలు గాలి కొదిలేసిందని, వారి సమస్యలు పరిష్కరించాలనీ బి ఆర్ ఎస్ ములుగు నియోజక వర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో టీచర్ల ధర్నాకు మంగళవారం బడే నాగజ్యోతి మద్దతు తెలిపి మాట్లాడారు. సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జీవో నెంబర్ 25ను సవరించాలని, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని, సబ్జెక్టు వర్క్ లోడ్ అనుగుణంగా టీచర్ పోస్టులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు, నాయకులు పోరిక గోవింద్ నాయక్, సానికొమ్ము రమేష్ రెడ్డి, వేముల పల్లి భిక్షపతి, ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, పోరిక విజయ్, చెన్న విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి చొరవ తీసుకోవాలి

### తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్



ములుగు టౌన్, ఆగస్ట్ 5, (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా లో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించడం కోసం ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి సీతక్క చొరవ తీసుకోవాలనీ తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువత చాలా మంది ఉన్నారని అన్నారు. ప్రజలకు ఉచిత పథకాలు కాకుండా ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రజలకు కావల్సిన ఉచిత విద్య, వైద్యం పై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు.

# ఓర్వలేకనే కాళేశ్వరం పై కుట్రలు

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**

**ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పార్టీ శ్రేణులతో కలిసి వీక్షించిన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి**

ములుగు రూరల్, ఆగస్టు 5 (మేజర్ న్యూస్ సూర్య) : కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ హయాంలో నిర్మించారనే అక్కసుతోనే కాంగ్రెస్ నాయకులు ఓర్వ లేని కుట్రలు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా పవర్ ప్రజెంటేషన్ ద్వారా ప్రసారాన్ని వీక్షించడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు పై చేస్తున్న కాంగ్రెస్ నాయకులు యొక్క దృషు ప్రచారాలను తిప్పుకొట్టాలని కోరుతూ హైదరాబాదులోని తెలంగాణ భవన్ నుండి మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు ఒక గుండెకాయ ఆమె పేర్కొన్నారు.





అలాంటి కాళేశ్వరం ప్రాజెక్టును కమిషన్లు పేరుతో, కమిటీ నివేదికల పేరిట కెసిఆర్ పై కుట్రలు దిగుతున్నారని ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికాళేశ్వరం కూలిందని అంటాడు. కాళేశ్వరం నీళ్లే గందమల్ల ప్రాజెక్టుకు ఎట్లా పోతున్నాయో సమాధానం చెప్పాలిసిన అవసరం ఉందని అన్నారు. మల్లన్న సాగర్ నుండి నీళ్ల మూసీలోకి నీళ్ల పోయడానికి 6000 కోట్లకు టెండర్లు ఎలా ఫైనల్ చెప్పాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు కూడా కాళేశ్వరంలోని అంతర్ భాగమే.కాళేశ్వరం కూలిందని అబద్దపు మాటలు చెప్పి.. గందమల్లకు పోయి కొబ్బరికాయలు కొట్టి, మల్లన్నసాగర్కు టెండర్లు ఎలా ఖరారు చేస్తారని ఆమె నిలదీశారు. కెసిఆర్ దురదృష్టంతో చేపట్టిన చర్యలలో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు నీరు అందించిన ఘనత కేసీఆర్ అని కొనిఆడారు. కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు తరాల కోసమే అని అభివర్ణించారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దృతప్రచారాలను గ్రామ గ్రామాన తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ రాజకీయ లబ్ది కోసమే కాళేశ్వరం కమిషన్ పేరుతో కాంగ్రెస్ నాయకులు లబ్ది పొందాలని చూస్తున్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కమిషన్ల పేరుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద్ నాయక్, తాటి కృష్ణ, వేములపల్లి బిక్షపతి, ములుగు మండల అధ్యక్షుడు స్థానికొమ్ము రమేష్ రెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, తాడువాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# చెత్త తరలింపు వాహనాల సమాచారం ఐసిసిసి కి అనుసంధానం చేయాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికం గా తనిఖీ చేసిన కమిషనర్**

వరంగల్ టౌన్, ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య: చెత్త తరలింపు వాహనాల సమాచారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి) కి అనుసంధానం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సానిటేషన్ కు సంబంధించిన వాహనాలైన స్వచ్ఛ ఆటోలు చెత్త తరలింపు ట్రాక్టర్లు, జెసిబి లు, టిప్పర్లు అనుసంధానం చేయాలని తెలిపారు. వాహనాలు పనిచేస్తున్నాయా, వాహనాలు ఆగితే ఎందు చేత ఆగాయి అని ఐ సి సి సి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్ లలోని పార్కింగ్ ప్రాంతాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు





చేయాలని, సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా కేటాయించిన వాహనాలకు ప్రత్యేక గుర్తింపు నంబర్ లను కేటాయించడం జరిగిందని అన్నారు. అట్టి లింక్ ను వారికి అందజేసిన తర్వాత ఆప్ ద్వారా వాహన దారులు డౌన్లోడ్ చేసుకొవాలని తర్వాత సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, 24/7 డ్యూటీ లో అందుబాటులో ఉండాలని తెలిపారు.అలారం సిస్టమ్ పనిచేయాలని, డంప్ యార్డ్ లో ట్రాన్స్ఫర్ స్టేషన్ లను ఐసిసిసి కి అనుసంధానించి పని చేసేలా చూడాలని పేర్కొన్నారు. డి సెంట్రలైజ్డ్ ట్రాన్స్పోర్ట్ కేంద్రాలను విలీన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, కాంపాక్టర్ లను పునరుద్ధరించి 3 వాట్స్ సామర్ధ్యం తో ఒక్కో కాంపాక్టర్ ను ఏర్పాటు చేయాలని ఇంకా అదనంగా ఉన్న జవాన్ లను టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ లలో వినియోగించే విధం గా చూడాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఏం హెచ్ ఓ డా.రాజేష్, ఐ టి మేనేజర్ రమేష్, ఐసిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

**రైతులు ఇబ్బంది పడవలసిన అవసరం లేదు**

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నల్లబెల్లి, ఆగస్టు 5, మేజర్ న్యూస్ సూర్య: యూరియా కోసం రైతులు ఇబ్బంది పడవలసిన అవసరం లేదని సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళ వారం నల్లబెల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో నల్లబెల్లి మండల తాసిల్దార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, నందిగామ, రేలకుంట గ్రామ అధ్యక్షులు జంగిలి మోహన్, వెంకట దాసు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎర్రవెల్లి రఘుపతిరావు బీసీ సెల్ మండల అధ్యక్షులు కుటుంబ రఘుపతి ,నందిగామ గ్రామానికి చెందిన గోపాల్ ,మేడిపల్లి శంకరయ్య ,నడి గొట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టాలి



### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

పరకాల, ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు సమగ్ర ప్రణాళికను అధికారులు రూపొందించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పలు శాఖల జిల్లా అధికారులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా డెయిరీ ఏర్పాటు, నిర్వహణ, పాల సేకరణ, పాలు, పాల ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, తదితర అంశాలపై అధికారులు, ములుకనూరు డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డి తో ఎమ్మెల్యే చర్చించారు. సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ ద్వారా పాలు, పాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. పాల ఉత్పత్తి పెంచేందుకు రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డెయిరీ తోడ్పాడుతుంద న్నారు. మహిళా సమాఖ్య ద్వారా ఏర్పాటు చేయనున్న డెయిరీ కి మంచి మార్కెట్ ఉంటుందని ఆకాంక్షించారు. డెయిరీ



ద్వారా నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను తీసుకువద్దామన్నారు. ములుకనూరు మహిళా డెయిరీ సహకారం తీసుకుందామన్నారు. పాల సేకరణ నుండి మార్కెటింగ్ వరకూ అన్నీ కూడా ప్రణాళిక ప్రకారంగా నాణ్యతగా ఉండేలా ప్రజల మన్నన పొందేవిధంగా కృషి చేయాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళా డెయిరీ ద్వారా పాలు, పాల ఉత్పత్తులను తీసుకురావాలని తెలిపారు. డెయిరీ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పాలు, పాల ఉత్పత్తికి మంచి బ్రాండ్ ను తీసుకురావాలన్నారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల డీఆర్డీవో లు మేన శ్రీను, కౌసల్య దేవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### విద్యా, సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విద్యా, సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, టాస్ తదితర పథకాల అమలు, వాటి పురోగతి గురించి కలెక్టర్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం పట్ల సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు తప్పనిసరిగా హెల్త్ చెకప్ చేయించాలన్నారు. పాఠశాలలకు సంబంధించిన వివిధ అంశాల సమగ్ర సమాచారం ఉండే విధంగా రికార్డుల నిర్వహణ ఉండాలన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ లో భోజనం ఎలా ఉంటుందని తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ నిర్వహించాలని, కిచెన్ కు ఉపయోగపడే కూరగాయల మొక్కలు పెంచాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు ఎల్పీజీ గ్యాస్ పొయ్యిలను వినియోగించేవిధంగా కనెక్షన్ తీసుకోవాలన్నారు. సులభంగా గ్యాస్ కనెక్షన్ పాఠశాలలకు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల పోస్టర్ ను కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ఆవిష్కరింపజేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, ఎంఈవోలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కడారి విక్రమ్ జన్మదిన వేడుకలు



కాటారం, ఆగస్టు 05, మేజర్ సూర్య న్యూస్:కాటారం మండల కేంద్రం లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ వేడుకలలో కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య దంపతులు పాల్గొన్నారు, వీరి సమక్షంలో కడారి విక్రమ్ కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య మాట్లాడుతూ కడారి విక్రమ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని, రాబోయే రోజుల్లో రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, మంథని నియోజకవర్గం యూత్ అధ్యక్షులు చీమల సందీప్, ఓంసింగ్ నాయక్, గంట దేవదాస్, భూపెల్లి రాజు, బిరెల్లి మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ పాదయాత్రను జయప్రదం చేయండి



ములుగు టౌన్, ఆగస్ట్ 5, (మేజర్ న్యూస్) : తెలంగాణా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 11న వరంగల్ లో జరుపతలపెట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని టీ యు ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నంధగిరి రజినీకాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు మురహరి భిక్షపతి అధ్యక్షత వహించగా రజినీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 20 నెలలు అవుతున్నా ఉద్యమ కారులను పట్టించుకొక పోవడం అన్యాయమని ఆయన దుయ్యబట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు ఒడపెల్లి శ్యాం, కందకట్ల మోహన్, జయ, జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏడుకొండలు, కోశాధికారి ధర్షనాల సంజీవ, మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి, సంధ్య రెడ్డి, గుళ్ళగట్టు సంజీవ, గాదె శ్రీనివాస్, ముంజాల భిక్షపతి, సర్దార్ పాషా, పాతిమ, పూలమ్మ, సుగుణ, సాధం గట్టయ్య, నర్ర భద్రయ్య, కామ కృష్ణమూర్తి, బొయిని సదయ్య, నరేడ్ల వేణు, నూనె శ్రీనివాస్, శెట్టి శ్రీధర్, సోమిడి రవి , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి... బిజెపి తోనే సాధ్యం

## బిజెపి రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళీ ప్రసాద్ రావు



**ఆత్మకూరు ఆగస్టు 05, మేజర్ న్యూస్ (సూర్య):** భారతీయ జనతా పార్టీ మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్నిఈరోజు పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండల కేంద్రంలో 100,101 వ బూత్ లో పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎం ఎల్ ఏ డా. పగడాల కాళీ ప్రసాద్ రావు ఆత్మకూరు మండల నాయకులతో కలిసి మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు గ్రామ ప్రజలకు ఇస్తూ డోర్ స్టిక్కర్స్ వేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారుపధాని నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాటి ప్రయోజనాలు ప్రజలకు వివరించారు



ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ తెలంగాణలో మార్పులు రాలే బతుకులు మారలే కాంగ్రెస్ బిఆర్ఎస్ దొందూ దొందే పెంక నుండి పొయ్యిలోకి తెలంగాణవికసిత గ్రామం కార్యక్రమంలో భాగంగా అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు చెందిన1.9 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేసి అందరికీ ఆకలి తీర్చిందన్నారు 100% ఇండ్లకు నల్లా నీరు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద 31.27 లక్షల మరుగుదొడ్ల నిర్మాణం గ్రామాల వీధి దీపాలకు ఎల్ ఈ డి బల్బుల పంపిణీతో గ్రామీణ సాధికారత సహకారం చేసిందన్నారు అన్నదాతకు అండగా కార్యక్రమంలో భాగంగాలి సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి సంవత్సరానికి 6000 రూపాయల పెట్టుబడి సాయం అందించిందన్నారు లిఅన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ 40,000 కోట్ల సబ్సిడీ లో అందించింది బిజెపి లిపండించిన ప్రతి గింజ కొంటూ వరి ధాన్యం సేకరణ పై 11 ఏళ్లలో 1.5 లక్షల కోట్లు వెచ్చించిందన్నారు యువత భవిత కోసం కార్యక్రమంలో భాగంగా ఉద్యోగాలు కల్పించే స్థాయికి యువత ఎదిగేలా ముద్ర యోజన ద్వారా 75.9 లక్షల ఖాతాల్లో 70,546.7 కోట్ల రుణాలు పంపిణీ చేసిందన్నారు.ఉపాధి అవకాశాలు అందుకునేలా యువతకు నైపుణ్య శిక్షణ, రోజ్ గార్ యోజన ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు

ఆడబిడ్డ కు బిజెపి వందనం కార్యక్రమంలో భాగంగాలి

కట్టెల పొయ్యి పొగ నుండి మహిళలకు విముక్తి కల్పిస్తూ ఉజ్వల యోజన తో గ్యాస్ సిలిండర్ల పంపిణీ చట్టసభల్లో 33% రిజర్వేషన్లను ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సాకారమైన మహిళ సాధికారత మన మోదీ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగాలి ప్రతి మారుమూల ప్రాంతానికి విద్య వైద్యాన్ని చేరువ చేస్తూ ఎయిమ్స్, సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు లితెలంగాణ ఆర్థిక ప్రగతికీ ఊతమిస్తూ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ టెక్స్టైల్ మీల్స్ అభివృద్ధికి ఆమోదంతెలంగాణకు అత్యాధునిక సాంకేతికలతో 5 వందే భారత్ రైళ్ల కేటాయింపు ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిధులు కేటాయించామన్నారుగ్రామీణ అభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్న.. మోడీ సంకల్పం సహకారం కావాలన్నా... అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి.. చిత్తశుద్ధితో పని చేయగలగాలి. ఈ లక్షణాలు ఉన్న వారిని ఎంపిక చేసి బిజెపి బలపరుస్తుందన్నారు బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మీ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించడం భాగంగా కార్యకర్తలు పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ బిజెపి మండల అద్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ భయ్యి రాజు ఒబిసి జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ఎదులపురం శ్రావణ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శులు బయ్యు పైడి రవ్వ శివప్రసాద్ మాజి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం బలవంతుల రాజు మండల మహిళ మోర్చ అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత మండల ఉపాద్యక్షుడు పిసాల సాంబయ్య బూత్ అధ్యక్షులు పిట్టల స్వామి మాచర్ల స్వామి కుక్కల కుమారస్వామి భయ్యు శ్రీనివాస్ బూర దశరతం వేముల సురేష్ సర్దార్ మరియు కార్యకర్తలు మన్నెం రాజిరెడ్డి రాచర్ల నరేష్ కుక్కల సదానందం బయ్యు సతీష్ బయ్యు సదానందం కుక్కల రఘుపతి టెంకు రాల రామారావు పొదిల సారయ్య తోట సునీల్ మంద రమేష్ బొల్లం నవీన్ పున్నం ఓదేలు తదితరుల పాల్గోన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక మాఫియా

**దేవరుప్పుల ఆగస్టు 05 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పేరిట చేస్తున్న అక్రమ ఇసుక మాఫియాను అరికట్టాలని స్థానిక తహసీల్దార్ ఆడెపు అండాల కు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అధికారుల అండ దండలతో అక్రమ ఇసుక రవాణా మాఫియా చేస్తూ.. పర్యావరణా, భూగర్భ జలాలకు భంగం కలిగిస్తూ, పరిమితులకు మించి ప్రకృతి విరుద్ధ కార్యక్రమాలు చేయడం తీవ్రంగా ఖండించిన మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఈ అక్రమ ఇసుక రవాణాను తక్షణమే అరికట్టాలని అన్నారు. మండలంలోని కోలుకొండ నుండి చిన్నమడూరు, పెద్దమడూరు, కడవెండి దేవరుప్పుల, గొల్లపల్లి వాగుల నుండి ప్రతిరోజు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే చోద్యం చూస్తున్న అధికారులనీ ఇసుక దందా వెనక కాంగ్రెస్ నాయకుల అండ ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి వాగుపై తొమ్మిది చెక్ డ్యాములు నిర్మించగా యాసంగి వానకాలం దేవాదుల నీటితో పరవళ్ళు తొక్కేదనీ నేడు ఎడారిగా మారిన వాగు దానికి తోడు ఇసుక తరలింపుతో వాగు పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటాయని అన్నారు. దేవరుప్పుల తహసీల్దార్ ఇసుక అక్రమ రవాణాపై తక్షణమే చర్యలు తీసుకొని అరికట్టాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ జిసిసి చైర్మన్ గాంధీ నాయక్ మాజీ మండల అధ్యక్షులు బస్వ మల్లేశం ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రామ్ సింగ్ నాయక్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు జోగు సోమనరసయ్య ఆలకుంట్ల యాదగిరి చిలిపురం సోమయ్య కూతాటి నరసింహులు ఎండి కాసీమ్ మజార్ పాషా తీగల సత్తయ్య కొత్త జలంధర్ రెడ్డి అనంతోజు కృష్ణమూర్తి మల్లిపెద్ది శ్రీనివాస్ రెడ్డి కత్తుల విజయ్ కుమార్ రెడ్డి కొత్త జలంధర్ రెడ్డి శీల తిరుమలేష్ తాటిపెల్లి మహేష్ బస్వ వెంకన్న దుబ్బాక రత్నాకర్ రెడ్డి కారుపోతుల బిక్షపతి మైదం జోగేశ్వర్ కోతి ప్రవీణ్ గండిపల్లి యాకయ్య తోటకూరి క్రిష్టయ్య లొడంగి వెంకటేశ్వర్లు మేకపోతుల నరసింహులు బోనగిరి యాకస్వామి మాచర్ల బాబు గేమా నాయక్ దేవా నాయక్ రాజన్న నాయక్ చింత యాదగిరి వర్రె మధు ఎర్రయ్య గోపాల్ దాస్ మల్లేష్ గౌడిశాల మల్లేష్ నక్క రమేష్ తోటకూరి దశరథ మడికొండ ఎల్లయ్య గౌడుగు మల్లికార్జున్ తోటకూరీ కిష్టయ్య తోటకూరి రామచంద్రు పల్లెర్ల నవీన్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గద్దం రాజు మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్ చింత పరశురాములు మేడ విద్యాసాగర్ కత్తుల సుధాకర్ సులుగూరి మహేష్ రాజ్ కుమార్ ఆనంద్ తాళ్లపల్లి మహేష్ బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మధు గుండె రమేష్ నలుగూరి పరుశు రాములు మేడ దయాకర్ కారుపోతుల గిరి వంగ అర్జున్ పానుగంటి కృష్ణ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సభ ను విజయవంతం చేయండి

**ఆత్మకూరు ఆగస్టు 05, మేజర్ న్యూస్ (సూర్య):**

ఈనెల 7వ తేదీన హనుమకొండ జిల్లాలోని హసన్పర్తి మండలం, చింతగట్టు గ్రామంలోని ఎం టీ ఆర్ గార్డెన్లో నిర్వహించనున్న వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ పిలుపునిచ్చారు.పెన్షన్ పెంపు కోసం జరుగుతున్న ఈ మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సభలో జిల్లావ్యాప్తంగా వందలాదిగా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, బీడీ కార్మికులు, గీత కార్మికులు, మరియు మంచానికి పరిమితమైన కండరాల క్షీణతతో బాధపడుతున్న వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.రఘు మాదిగ మాట్లాడుతూ, ప్రస్తుతం వికలాంగులకు అందుతున్న రూ.4000 పెన్షన్ను రూ.6000కి, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, బీడీ, గీత కార్మికులకు అందుతున్న రూ.2000ను రూ.4000కి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా ఈనెల 13వ తేదీన "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని లక్షలాది మంది పెన్షన్ దారులతో నిర్వహించనున్నట్టు రఘు మాదిగ వెల్లడించారు. జిల్లా మహాసభతో ఈ ఉద్యమానికి ప్రారంభం కావడంతో, ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి

## కిసాన్ అగ్రి స్టోర్ ఎదుట ధర్నా

## తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్



**దేవరుప్పుల ఆగస్టు 05 మేజర్ న్యూస్ (సూర్య):** వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు ధరలకు ఉంచాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని మార్కెట్లను సైదా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని ధర్మాపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం మండల మహాసభ జాటోతు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. రైతు సంఘం మండల అధ్యక్షుడు పయ్యావుల బిక్షపతి ఆధ్వర్యంలో అదే గ్రామంలోని కిసాన్ అగ్రో సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి దివ్య హామీ ఇవ్వడంతో దర్నాను విరమింపజేశారు. ఈ సందర్భంగా దేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కారం మార్గాలు తెలంగాణ రైతు సంఘం కర్తవ్యం అంశంపై ముఖ్యఅతిథిగా హాజరైన భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ

రాష్ట్రానికి కేంద్రం నుండి 9.80 లక్షల టన్నుల యూరియా కేటాయిస్తే 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారు. 4,23 లక్షల టన్నుల యూరియా లోటు ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా జిల్లాలో 8వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే కేవలం 6వేల మెట్రిక్ టన్నులు మాత్రమే నేటి వరకు అందిందని దీనిలో ఇప్పటికే జూన్,జూలై మాసాలలో రైతులకు అందించడం వలన నిలువ లేకుండా ఉండే అటువంటి పరిస్థితి ఏర్పడుతుందని ఆగష్టు మాసంలో వానాకాలం సీజన్ కొనసాగుతుందని, రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులకు అవసరమైన యూరియా,డిఏపి, పురుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. అదేవిధంగా ఈ వానకాలం సీజన్లో ఎరువులు విత్తనాలు పురుగుల మందులు ఒక్కొక్క ప్యాకెట్ బస్తాపై 100 నుంచి 150 రూపాయల రేట్లు పెంచారని అదేవిధంగా యూరియాను జిల్లాలో 300 నుంచి 350 రూపాయలకు రైతులకు విక్రయిస్తున్నారని, దొడ్డు రకం యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నారు. అదేవిధంగా రైతు వ్యతిరేక విద్యుత్ సవరణ చట్టాన్ని మార్కెట్ ముసాయిదా చట్టాన్ని రద్దు చేసుకోవాలని ప్రైజ్ డెప్సిటీ పేమెంట్ స్కీమ్ వెనక్కి తీసుకోవాలని ముఖ్యంగా రైతులకు అనుకూలంగా పంటల భీమా పథకాన్ని తీసుకురావాలని, వ్యాప్తంగా రైతు రుణాలు అన్నిటిని మాఫీ చేయాలని అన్నారు. అమెరికా ఉపాధ్యక్షులు జేడివాన్స్ మరియు ఇంగ్లాండ్ ప్రధానితో దేశ ప్రధాని మోడీ కుదుర్చుకున్న ఒప్పందాలు రైతులకు వ్యతిరేకంగా ఉన్నందున వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వచ్చి రెండు సంవత్సరాల పూర్తి కావస్తున్న నేటికీ పంట రుణాలను మాఫీ చేయడంలో పూర్తిగా విఫలమైందని అగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకురావడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రైతుల వద్ద కొనుగోలు చేసిన సన్నారకం దాన్యం బోనస్ డబ్బులు నేటికి రైతులకు ఖాతాలో జమ చేయలేదని, దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జిల్లాలను లిఫ్టింగ్ చేసి జిల్లాలోని చెరువులు కుంటలు నింపి జిల్లా రైతలను ఆదుకోవాలని భవిష్యత్తులో రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రమేష్, జాటోతో కోటి, రామ్, రమేష్, రాములు, లకావత్ సోమన్న, జాటోతు లాలు, జాటోత్ నరసింహ, జాటోత్ మహేందర్, జాటోత్ గోపాల్ జాటోత్ చత్రు జాటోత్ నవీన్ కుమార్, జాటోత్ నవీన్, జాటోతు భీముడు, జాటోతా అమర్ సింగ్, జాటోత్ కోబాల్, జాటోత్ బుజ్జమ్మ, జాటో దస్రు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**భీమదేవరపల్లి, ఆగస్టు 05 (మేజర్ న్యూస్ సూర్య):** విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్ అన్నారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగంలో సుమారు 8వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యారంగంపై దృష్టి సారించలేదని మండిపడ్డారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల గోడు వినకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్సుపాసులు అందించాలని, పెండింగ్ లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ బిల్లులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల కార్యదర్శి కొండ చరణ్, అధ్యక్షులు నరికే పవన్ కుమార్, మండల సమితి సభ్యులు చిర్ర సాయిచంద్, పెండ్యాల బన్నీ, సురేష్, రామ్ చరణ్, సిద్దార్థ్, మాడుగుల జోసెఫ్, అభిలాష్, విశ్వతేజ, విష్ణువర్ధన్, అభిరామ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడ ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన రాజ్ కుమార్.


**కొత్తగూడ ఆగస్టు 05 (మేజర్ న్యూస్ (సూర్య)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బదిలీపై వచ్చిన 2014 బ్యాచ్ కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ (%IT&C%)శ్రీ రాజ్ కుమార్ మహబూబాబాద్ జిల్లాలో కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో మంగళవారం రోజునఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ఐపీఎస్,నిమర్యాదపూర్వకంగా కలిసి ఎస్పీకి మొక్కను బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..ప్రజలతో మెరుగైన పరస్పర సంబంధాలు కలిగి ఉండాలని, పోలీస్ విధుల్లో నైతికత, పారదర్శకత పాటించాలనీ, కేసులపైవేగంగాస్పందించడంతో పాటు బాధితులకు న్యాయం అందేలా కృషి చేయాలనికొత్తగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పటిష్టంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందితో సమన్వయం చేసుకుంట ముందుండాలని, బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ రాజకుమార్ కుఎస్పీ సూచించారు.

# నేషనల్ ఫోటోగ్రఫీ పోటీలలో ఎంపికైన మరిపెడ ఫోటోగ్రాఫర్

**మరిపెడ,ఆగస్టు 05,మేజర్ న్యూస్(సూర్య):**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత,సంస్కృతి కమిషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకారంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ (ఐఐపీసీ) ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా (పిఏఐ) వారు వరల్డ్ ట్రైబల్ డే సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ ఫోటోగ్రఫీ పోటీలలో మరిపెడ మున్సిపాలిటీకి చెందిన షేక్ ఫక్రుద్దీన్ (సమీర్ ఫోటో స్టూడియో)తీసిన ఫోటో ప్రతిష్టాత్మక ట్రైబల్ ఫోటో ఆఫ్ ది ఇయర్ అవార్డు 2025 కు ఎంపిక కావడం జరిగింది ఈ అవార్డును ఆగస్టు 18న విజయవాడ బాలోత్సావ్ భవన్ లో జరిగే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలలో అందుకోనున్నారు

# పుట్టిన ప్రతి బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టాలి

**నెల్లికుదురుఆగస్టు5మేజర్ న్యూస్(సూర్య)**

పుట్టిన వెంటనే ప్రతి బిడ్డకుముర్రుపాలు పట్టాలనిఅంగన్వాడి టీచర్లు తల్లులకు తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని వస్త్రాం తండాలోతల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పసిబిడ్డలకు తల్లిపాలు అత్యంత శ్రేయస్కరమని, సంపూర్ణపోషకా హారంఅందివ్వాలని అన్నారు. ప్రతి బిడ్డకు ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలు అందివ్వాలని,అదనంగా ఆహారంతో పాటు రెండుసంవత్సరాలుతల్లిపాలుఅందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్లు వెంకటలక్ష్మి,లక్ష్మి,వసంత,కార్యదర్శి కారోబార్ ఆశాకార్యకర్తలు తల్లులు గర్భిణీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

**గార్ల ఆగష్టు 5 మేజర్ (సూర్య)**

మద్యానికి బానిసై జీవితం పై విరక్తి చెంది వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ ఐ రియాజ్ పాష తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో ని పాత పోచారం గ్రామానికి చెందిన షేక్ అంకుష్ (41) గత ఐదు సంవత్సరాలు నుండి మద్యానికి బానిస అయి పక్షవాతం తొ బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ నెల రెండో తారీఖున గడ్డి మందు తాగగా వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం చనిపోయినాడని మృతుడి అన్న షేక్ రఫీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## జిల్లా సన్నాహక మహాసభను జయప్రదం చేయాలి



**భీమదేవరపల్లి, ఆగష్టు 05 (మేజర్ న్యూస్ సూర్య):**

ఈనెల 7న హసన్పర్తి మండలం చింతగట్టు లోని ఎంటిఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న సన్నాహక జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ముస్తఫాపూర్, మల్లారం, ముత్తారం, గట్లనర్సింగాపూర్, కొత్తకొండ, బొల్లోనిపల్లి, రాంనగర్ గ్రామాల్లో కడారి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, బీడి, గీత కార్మికుల పెన్షన్లు పెంచుతామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ దారులందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామన్నారు. ఈనెల 13న హైదరాబాద్ లో లక్షలాది మంది పెన్షన్ దారులతో నిర్వహించే మహా గర్జన కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాడుగుల ప్రభుదాస్, కొండ్ర సత్తయ్య, కవిత, కుమారస్వామి, ప్రతాప్, శ్రీకాంత్, సారయ్య, స్వామి, బాబు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గండి పూడ్చివేత.

**నర్సింహుల పేట ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్.**



36 గంటల్లోనే గండిని పూడ్చివేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్. మొన్న రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని కొమ్ములవంచ రైట్ కెనాల్ ఆయకట్టు ఒక్కసారి ఉధృతంగా ప్రవహించడంతో జయపురం మరియు బక్క తండా గ్రామపంచాయతీ పరిధిలో కాలువకు గండిపడి సుమారు 10 ఎకరాలు నాటు వేసిన పొలం కొట్టుకుపోవడం జరిగింది. దీంతో వెంటనే అక్కడికి రైతులతో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ మరియుఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పరిశీలించి డోర్నకల్ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సూచన మేరకు రైతుల సహాయముతో జెసిబి మరియు ట్రాక్టర్ ల తో వెంటనే 36 గంటల్లో లోపు గండి పూడ్చడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ మరియు ఇరిగేషన్ అధికారులు పరిశీలించడం జరిగింది. ఈకార్యక్రమంలో శీను, వెంకన్న, బిక్కు రైతులు పాల్గొన్నారు.

# ఇంటి ఇంటికి బిజెపి..

## బిజెపి రాష్ట్ర క్రమ-శిక్షణ సంఘం కమిటీ చైర్మెన్ మార్తినేని ధర్మారావు



**కేసముద్రం,ఆగస్టు 5:**

మహాసంపర్క్ అభియాన్ లో భాగంగా ఆగస్టు 5న, మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమష్ ఆద్వర్యంలో కేసముద్రం స్టేషన్ లోని 56 వ బూత్ అధ్యక్షుడు సింగంశెట్టి మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్య క్రమానికి ముఖ్య తిధిగా బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పాల్గొన్నారు. ఈ సందర్భముగా మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజయాలను, ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కలిసి వివరించాలని అన్నారు. గత 11 సంవత్సరాలుగా, కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రాథమిక పారిశు ధ్యం నుండి అంతరిక్ష పరిశోధన వరకు బహుళ రంగాలలో ముందుకు సాగిందని ధర్మారావు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి నాయకులు, కార్యకర్తలు, ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రతీ బూత్ కమిటీ అధ్యక్షుడు కనీసం 100 ఇళ్లను సందర్శించి, ప్రధాని మోదీ సందేశం అందించాలన్నారు. మద్దతు తెలిపేందుకు 92400 15366 మిస్డ్ కాల్ నంబర్ ప్రజలకు అందుబాటులో ఉందన్నారు అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించేలని కార్య కర్తలను కోరారు . గత దశాబ్దంలో వ్యవసాయం, పరిశ్రమలు, ఎంఎస్ ఎంఈ, రైల్వేలు, రోడ్డు మార్గాలు, సాంకేతికత వంటి వివిధ రంగాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని నేను నొక్కి చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులు అర్హులైన జనాభాకు చేరేలా, అట్టడుగు స్థాయి అభివృద్ధికి, అందరి సాధికారతకు దోహద పడేలా కార్యకర్తలు నిర్వహించాలని అన్నారు. గడపగడపకూ బిజెపి సందేశాన్ని చేరవేస్తూ బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల చేస్తున్న మోసాలను వివరిస్తూ పండ్ల వ్యాపారులను కలసి యుపీఐ పేమెంట్స్ ఎలా జరుగుతుంది అని వివరిస్తూ, ముద్ర లోన్ల లబ్దిదారులును కలసి వివరాలు తెలుసుకొని వారికి మోడీ ప్రభుత్వ విజయాల కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పి బిజెపికి అండగా నిలవాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామ చంద్రరావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు, బోగోజు నాగేశ్వర చారి, భువనగిరి ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు, కొండపల్లి మహేందర్ రెడ్డి, చలగోల వెంకటేష్, నాగనబోయిన చంద్రకళ, మండల నాయకుల గాంతి వెంకట్ రెడ్డి, దళిత్ మోర్చా నాయకుల పూర్ణకంటి భాస్కర్, సీనియర్ నాయకుల మల్యాల రాములు, మంగ వెంకన్న, పోలేపల్లి సంపత్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య, బండి వెంకన్న జంగిటి అనిల్, మందుల ప్రభాకర్, బానోత్ సంపత్, జాటోత్ నరేష్, దొంతర బోయిన భరత్, జుజ్జురి వీరభద్ర చారి, తదిత రులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలు ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..

## ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి..

**కేసముద్రం,ఆగస్టు5:**

కేసముద్రం మండలంలోని క్యాంపు తండా గ్రామ పంచాయతీ పరిధి మాతృ తండా అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ టీచర్ తిరునగరి వాణి ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ ప్రేమ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ పోషకాలని ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుండి వారం రోజుల పాటు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవడం ఆనవాయి తీగా వస్తుందన్నారు. తల్లి బిడ్డకు ముర్రు పాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి శిశువుకు రోగాలు దరిచేరవని సరైన అవగాహన లేని కారణంగా ముర్రు పాలు బిడ్డకు తాపించక పోవడంతో త్వరగా వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుందని బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. తల్లిపాలలో ఖనిజాలు, మాంస కృతులు, విటమిన్- ఏ సమృద్ధిగా ఉంటాయని పిల్లలకు అస్తమా మల బద్ధకం రాకుండా ఉంటాయని వివరించారు. ఇప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు అని తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి మానసిక ఒత్తిడి రక్తస్రావం తగ్గుతుందని వివరించారు. ఈ కార్య క్రమంలో అంగ న్వాడి టీచర్ తిరునగరి వాణి, పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్, బాలింతలు, అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



కమలాపూర్ ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య :-

హనుమకొండ జిల్లా హసన్పర్తి లోని ఎన్టీఆర్ గార్డెన్ లో ఈ నెల 07 న వికలాంగుల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల ఇన్చార్జ్, ఎంఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వైకె విశ్వనాధ్ మాదిగ కోరారు. కమలాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ శనిగరపు రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గ్యారంటీలలో ఒక్కటైనా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, బీడీ, గీత కార్మికుల పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు వారి హామీల అమలుపై ఆలోచనే చేయడం లేదని మండి పడ్డారు. పెన్షన్ దారులు అందర్నీ ఏకం చేసి రేవంత్ రెడ్డి సర్కారు పై యుద్ధం చేయడానికి తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కమిటీలు వేయాలని మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు గ్రామాల్లో కమిటీలు వేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులందరితో ఈ నెల 13న హైదరాబాదులో లక్షలాదిమంది వికలాంగులతో మహా గర్జన మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభ కు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వికలాంగులు, వితంతుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి మెడలో వంచి తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నదునూరి ప్రసాద్, శనిగరపు జనార్ధన్, ఇసంపల్లి శంకర్, అంబాల సాంబయ్య, పాముకుంట్ల రమేష్, పూర్ణచందర్, స్వామి, సుధాకర్, రమేష్, రామ్మూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్ట్ లు పంపిణి.

## మాజీ సర్పంచ్ మందుల యాకన్న

నర్సింహులపేట ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్.



మంగళవారం మండలంలోని జయపురం గ్రామ ప్రభుత్వ పాఠశాల లో సుమారు 80 మంది విద్యార్థులకు ఎనిమిది వెయ్యిల రూ: విలువ చేసే టై, బెల్ట్ లు మందుల చుక్కమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ సర్పంచ్ మందుల యాకన్న పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓ వెంకటయ్య మాట్లాడుతూ పాటశాలకు ఎలాంటి అవసరం ఏర్పడిన గ్రామస్తులు సహాయం చేయడంలో ముందుంటారని, విద్యార్థులకు టైం,బెల్ట్ లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని,ఉపాధ్యాయులతో కలిసి మందుల యాకన్నకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ రాంమోహన్ రావు హాజరై మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా, ప్రభుత్వ పాఠశాలల్లో తగిన అర్హతలు, మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విద్యా బోధన అందిస్తున్న మని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా రెండు జతల ఏకరూప దుస్తులు, పాట్య పుస్తకాలు, రాత పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నానమని, విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకట్రాం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మందుల ఉపేంద్ర, రిటైర్మెంట్ పీఈటీ నెలకుర్తి, వీరారెడ్డి, మాజి ఎస్ఎంఎస్ చైర్మన్ రావుల శ్రీనివాస్, చెన్నారెడ్డి, పీఆర్పీ లు వీరన్న,రవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు...



కేసముద్రం,ఆగస్టు 5:

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఆయుబ్ ఖాన్,ధన్నసరి మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్,తరాల సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి మహమ్మద్ తాజోద్దీన్, ఎండీ నవాజ్ అహ్మద్, కమల్,మాజీ ఉప సర్పంచ్ రఫీ,మాజీ వార్డు మెంబర్ బాలు, ఎండీ, ఎలేందర్,రాజేష్,పిల్లి రమేష్, బోడా విక్కి, శ్రీనివాస్,జల్లంపల్లి శ్రీనివాస్, ఎండీ అలీమ్, సేవల్, బాదావత్ శంకర్, ఆంగోత్ బాల, బధ్య నాయక్, ఉప్పునూతల శ్రీను,కోదండ పాణి, కళాధర్,ఎండీ సమీర్, కాట్రేవుల హరికృష్ణ, రాకేష్, అఖిల్, సంతోష్, సేవల్, చందు, చంటి, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కరాటే ఛాంపియన్ షిప్ కు ఎంపికైన జిఎస్ఎస్ఆర్ విద్యార్థులు

భీమదేవరపల్లి, ఆగస్టు 05(మేజర్ న్యూస్ సూర్య):



ఈనెల 8 నుంచి 10 వరకు ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలకు జిఎస్ఎస్ఆర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ జిఎస్ఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న పి.హాని, పి. గ్రీష్మ, శ్రీనిధి కరాటే పోటీలలో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను మంగళవారం కావేరి సీడ్స్ అధినేత భాస్కర్ రావు, హెచ్ఎం భాగ్యలక్ష్మి, కోచ్ రవళి, ఉపాధ్యాయ బృందం, కావేరి కంపెనీ యాజమాన్యం అభినందించారు.

# టీవీ రిపేర్ చేస్తామని చోరీకి పాల్పడిన దొంగలు

నడి కూడ ఆగస్టు 5 మేజర్ న్యూస్ సూర్య

నడికూడ మండలం వరికోలు గ్రామానికి చెందిన గాలిబు రాజు ఇంట్లో గుర్తుతెలియని దుండగులు టీవీ రిపేర్ చేస్తానని చెప్పి బంగారంతో పాటు వెండి నగదును ఎత్తుకెళ్లిన సంఘటన వరికోలు గ్రామంలో చోటుచేసుకుంది.



బాధితులు పోలీసులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజు తన భార్యతో పాటు ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లగా ఇంటి వద్ద రాజు తల్లిదండ్రులు ఉన్నారు. మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వచ్చి నీ కొడుకు రాజు ఇంట్లో టీవీ రిపేర్ చేయమని పంపించాడని నమ్మబలికి ఇంట్లోకి వెళ్లి టీవీ రిపేర్ చేస్తునట్లు నటించి బీరువాలో ఉన్న రెండు బంగారు ఉంగరాలు, రెండు బంగారు చైన్లు, 20 తులాల వెండి, పదివేల నగదుతో ఊడయించారు. బాధితులు తమ బంగారం నగదు పోయిందని బోరున విలపిస్తూ పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేస్తున్నట్లు పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నెల్లికుదురుఆగస్టు5మేజర్ న్యూస్(సూర్య)

సీజనల్ వ్యాధులపట్లఅప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండాలనిమెయిన్ కోఆర్డినేటర్ మద్దెల రమఅన్నారు. మంగళవారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బాలవికాస అనుబంధసంస్థ జన వికాస ఆధ్వర్యంలోహనుమకొండ లక్ష్మి నరసింహ హాస్పిటల్స్ వారికి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 120 మందికిపరీక్షలు నిర్వహించారు. అనంతరం మెయిన్ కోఆర్డినేటర్ రమ తో కలిసి పంచాయతీ కార్యదర్శిఅశోక్ మాట్లాడుతూ మహిళల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్నిప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరాంజలి సుభాష్,కృష్ణవేణి రాజేష్, కోఆర్డినేటర్ సరిత,కారోబార్ రమేష్,పద్మ, కోటేశ్వరి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం కమీషన్ కాంగ్రెస్ కమిషన్ గా మారింది

- స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి
- పారిశుధ్య యంత్రాలను మెయింటేన్ చేయలేని స్థితిలో ప్రభుత్వం
- కావాలనే బీఆర్ఎస్ పార్టీపై అపనిందలు
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**మరిపెడ,ఆగస్టు 05,మేజర్ న్యూస్(సూర్య):** ఘోష్ కమిషన్ కాంగ్రెస్ నాయకులు,మంత్రులు చెప్పిన మాటలే కమిషన్లో పొందుపర్చి నివేదికగా ఇవ్వటం ప్రజాస్వామ్యానికి చేటని మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆరోపించారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే రైతుల బాగు కోసం పని చేయాలని, సకాలంలో కాళేశ్వరం నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి బీసీలను మభ్య పెట్టే విధంగా డిల్లీ లో ధర్నా లు అంటూ నాటకాలు చేస్తున్నారు.హామీ ఇచ్చే ముందు రేవంత్ రెడ్డికి రాజ్యంగా సవరణ చేయకుండా రిజర్వేషన్లు సాధ్యం కావని తెలియదా అని ప్రశ్నించారు.రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలు కోర్టులో పొడగించేందుకు ఎత్తుగడ వేస్తున్నారన్నారు.పాలన లేక గ్రామాల్లో వ్యవస్థలు లోపించాయని,కనీసం పారిశుధ్య యంత్రాలను కూడా మెయింటేన్ చేయలేని స్థితిలో జీపీలు ఉన్నాయన్నారు.జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను మభ్య పెట్టి చేతు లెత్తేసిందన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించి మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని జోస్యం పలికారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మాజీ వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, మాజీ జిల్లా కో ఆప్షన్ ఆయూబ్, బీఆర్ఎస్ నాయకులు తేజావత్ రవీందర్, హరినాయక్, కాలు నాయక్, దిగజర్ల ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ లో సిఆర్ఐ పంప్స్ షోరూం ప్రారంభం



**కమలాపూర్ ఆగస్టు 05 మేజర్ న్యూస్ సూర్య :-** కమలాపూర్ మండల కేంద్రంలోని భాగ్యలక్ష్మి ఎలక్ట్రికల్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్ వారు మంగళవారం ఏర్పాటు చేసిన సిఆర్ఐ పంప్స్ షోరూం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సిఆర్ఐ జోనల్ మేనేజర్ మధుసూదన్ తెలంగాణ మేనేజర్ కీర్తి శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. లో ఓల్టేజీలోఎక్కువ నీటిని సరఫరా చేసే దమ్మున్న పంపు సిఆర్ఐ మాత్రమేనని, ప్రతి 100 మంది రైతుల్లో 90 మందికి పైగా సిఆర్ఐ పంపులను ఇష్టపడతారని, వ్యవసాయ రంగంతో పాటు డొమెస్టిక్ రంగంలో కూడా రకరకాల మోడల్స్ లో సిఆర్ఐ పంపులు సి ఆర్ ఐ కంపెనీ తయారు చేస్తూ ప్రజల మన్ననలు పొంది ఉన్నదని తెలిపారు. కమలాపూర్ మండల ప్రాంతంలో అనేక మంది రైతులు, ప్రజలు సిఆర్ఐ పంపులని ఇష్టపడతారని, ఇక్కడి రైతుల, ప్రజల, మెకానిక్ ల సపోర్టింగ్ సిఆర్ఐ కంపెనీకి ఎంతగానో ఉందని ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి షో రూమ్ ప్రారంభోత్సవానికి స్థానిక సీఐ హరికృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అవ్వటం ఝాన్సీ రవీందర్ సీనియర్ రాజకీయ పార్టీ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, సిఆర్ఐ పంప్స్ కంపెనీ నుండి ముఖ్య అతిథులుగా జోనల్ మేనేజర్ మధుసూదన్, తెలంగాణ మేనేజర్ కీర్తి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు దీపక్, సురేష్, సర్వీస్ ఇంజనీర్ కన్నన్ లతోపాటు రైతులు మెకానిక్ మిత్రులు మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**పాలకుర్తి ఆగస్ట్ 05 మేజర్ న్యూస్ (సూర్య)**




పాలకుర్తి మండలం పెద్దతండ (బి) గ్రామపంచాయతీ శివారు ఇప్పలకుంట తండా లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి అనుబంధ ఆహారం గురించి తల్లులకు అవగాహన కల్పించడం మరియు 6 నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్లు కోమల, శ్రావణి, స్వర్ణలత,ఆయాలు వి ఓ ఏ సులోచన, తల్లులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఇనుగుర్తి పిఆర్టియు మండల శాఖ అధ్యక్షుడు సూరం భాస్కర్ రెడ్డి.




**ఇనుగుర్తి, ఆగస్టు 05, మేజర్ న్యూస్ (సూర్య):** ఇనుగుర్తి మండల పిఆర్టియుటిఎస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు సూరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని బకాయిలను ఈనెల 15లోగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సెప్టెంబరు 1న పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద సిపిఎస్ రద్దు కోసం నిర్వహించబోతున్న మహా ధర్నా కార్యక్రమంలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు అమ్మ యాకయ్య, మండల శాఖ కార్యదర్శి రమేష్, అసోసియేట్ అధ్యక్షులు వీరన్న, జిల్లా బాధ్యులు దేవేందర్, రాములు మరియు ఇనుగుర్తి పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికీ బీజేపీ

**హసన్పర్తి, ఆగస్టు 5, మేజర్ న్యూస్ (సూర్య).**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక ప్రచారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో, హసన్పర్తి మండలంలో మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రభారి రఘునాథ్ రెడ్డి పాల్గొని, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమ ప్రారంభంలో గ్రామాలలోని దేవాలయాలను సందర్శించి, దైవ ఆశీస్సులతో ప్రచారం ప్రారంభమైంది.ఎంపిటిసి ప్రబారులు అనంతసాగర్-జీల సురేష్ యాదవ్, మడిపల్లి- చకిలం రాజేశ్వరరావు, జైగిరి- దాది మధుసూదన్ వీరు ఎంపీటీసీ స్థానాలకు ప్రభారులుగా ఉన్న గ్రామాల్లో పాంప్లెట్లు, స్టిక్కర్లు ఆవిష్కరించి ఇంటింటా ఇవ్వడం జరిగింది. బీజేపీ సందేశాన్ని ఇంటింటికీ చేర్చేందుకు గ్రామంలోని బూత్ అధ్యక్షులకు సూచించడమైంది.ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డ్ మెంబర్స్, దాసరి రాజు, తాళ్ల శ్యాము, మండల ప్రధాన కార్యదర్శి శంకర్,ఎర్రగోళ్ల రాజు, ముద్రవేణి రాజు యాదవ్,బూత్ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో రాయితీపై వ్యవసాయ పరికరాలు

**పెద్దవంగర ఆగస్టు 5 (సూర్య న్యూస్)**

రైతులకు అందుబాటులో వ్యవసాయ పరికరాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందుబాటులో ఉన్నాయని దానికోసం దరఖాస్తు చేసుకోవడం కోసం దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, రెండు ఫోటోలు, ట్రాక్టర్ ఆర్ సి పుస్తకం జిరాక్స్ కాపీలను జత చేసి పెద్దవంగర రైతు వేదికలో ఇవ్వాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 7వ తారీఖు మధ్యాహ్నం ఒకటి గంటల వరకు మాత్రమే దరఖాస్తుకు అవకాశం ఉంది. పెద్దవంగర మండలానికి 9 రోట వేటర్ లు, 23 పవర్ స్ప్రేయర్లు అందుబాటులో ఉన్నాయని, ఎస్సీ ఎస్టీలకు 50 శాతం రాయితీ, ఇతరులకు 40 శాతం ,జనరల్ మహిళలకు 50 శాతం రాయితీతో పరికరాలను అందించనున్నామని ఒక ప్రకటనలో తెలిపారు అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేయాలి



**పాలకుర్తి ఆగస్ట్ 05 మేజర్ న్యూస్ (సూర్య)**

ఆగస్టు 7వ తేదిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు జనగామ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి అని బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలో సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశం లో ముఖ్యఅతిథిగా సౌడ రమేష్ పాల్గొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం స్థాయి మండల లఅధ్యక్షులు ఆ పై స్థాయి నాయకులు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా లేగ రామ్మోహన్ రెడ్డి పాల్గొని ఈ మధ్యనే రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికైన ఎన్ రామచంద్ర రావుజనగామ జిల్లాలోని ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికి ఈనెల 7 వ తేదీన జనగామ కి వస్తున్నారు, కావున పాలకుర్తి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటన విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అధికార ప్రతినిధులు కదుదులు నిరంజన్ రెడ్డి, చింత సృజన్, జిల్లా నాయకులు, సాయిని ఝాన్సీ, పల్లె కుమార్ , వల్లకొండ రవి భాగాల నవీన్ రెడ్డి, జగదీష్, పాలకుర్తి మండల ఉపాధ్యక్షులు యాదగిరి వివిధ మండలాధ్యక్షులు పైండ్ల రాజేష్, గట్ల రాంబాబు, నూనె అనిల్, పులిగిల్ల ఉపేందర్ కట్టొజు భాస్కరచారి బసవ,భాస్కర్ లతో పాటు మండల నాయకులు అమరేందర్ ,జగదీష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు,పాదరక్షకాల పంపిణీ

**ఇనుగుర్తి, ఆగస్టు 05, మేజర్ న్యూస్ (సూర్య):**



కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలంలోని అయ్యగారి పల్లె గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ సహకారంతో జోనల్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి సమక్షంలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, పాదరక్షకాలు, చేతి గ్లౌజులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఫాస్ట్ జోనల్ చైర్మన్ ఎర్నం శ్రీరాములు, సభ్యులు డాక్టర్ మోహన్ నాయక్, రాపోల్ శ్రీనివాస్, రుద్ర శ్రీకాంత్, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మడిపెద్ది వెంకటేష్, మామిడి సోమయ్య, పంచాయతీ కార్యదర్శి వాణి మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏపీఎంకి ఘనస్వాగతం

**దేవరుప్పుల ఆగస్టు 05 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల నూతన ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన తేరాల శోభారాణికి మంగళవారం కార్యాలయం సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ ఏపీఎంగా విధులు నిర్వహించిన వెంకట్ రెడ్డి బదిలీపై నూతనకల్ మండలానికి వెళ్ళగా వారి స్థానంలో తేరాల శోభారాణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఏపిఎం మాట్లాడుతూ అందరి సహకారంతో పొదుపు సంఘాల మహిళలను, మహిళ సంఘం అధ్యక్షులను, సిసి లు, వివోఏ లకు అందరికీ అందుబాటులో ఉంటూ మహిళ సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఏపీఎంను సన్మానించి స్వాగతం పలికిన వారిలో సీసీలు సోమనారాయణ శంకర్ ఉమారాణి సుదర్శన్ వివోఏ లు గంగరాజు మల్లయ్య మల్లేష్ సరళ హేమలత అండాలు అశ్విని ఆస్మ సమ్మక్క ఫాతిమా సోమలక్ష్మి రజిత సిబ్బంది మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



# పేరుకు పోయిన వ్యర్థాలు తొలగింపు..

**కాళేశ్వరం ఆగస్టు 5 మేజర్ న్యూస్ సూర్య:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గోదావరి తీరం వద్ద మంగళవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ పనులు నిర్వహించారు. గోదావరి తీరం వద్ద భక్తులు వదిలేసిన దుస్తులు వ్యర్థాలు అపరిశుభ్రంగా మారి పేరుకపోయి దుర్గంధం వెదజల్లడంతో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో పారిశుద్ధ సిబ్బంది వ్యర్థాలను తొలగించి డంపింగ్ యార్డ్ కు చేరవేశారు.



# బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణి

- గ్రేస్ స్వచ్ఛంద సంస్థ పనితీరు అభినందనీయం
- దంతాలపల్లి మండల ఎంఈఓ శ్రీదేవి
- చైర్మన్ బిషప్ జాకబ్ ఆదేశానుసారం పంపిణి




**దంతాలపల్లిఆగస్టు 05(సూర్య న్యూస్)**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కు గ్రేస్ సర్వీసు సొసైటీ, ఖమ్మం స్వచ్ఛంద సంస్థ చైర్మన్ బిషప్ జాకబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, నోటుబుక్స్, పలకలు ,పెన్నులుపంపిణి జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రేస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీ వేణు, మురళి రెడ్డి, జాన్ లు సంస్థ చైర్మన్ బిషప్ జాకబ్ ఆదేశానుసారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలైన యుపిఎస్ బిరిసెట్టిగూడెం,వాల్య తండా,ప్రాథమిక పాఠశాల దాట్ల, యుపిఎస్ బొడ్లాడ, దంతాలపల్లి ప్రాథమిక పాఠశాల, పెద్ద ముప్పారం ప్రాథమిక పాఠశాల,రేఖ్య తండా, యుపిఎస్ ఆగపేట, ప్రాథమిక పాఠశాల నిదానపురం లలో మొత్తం 720 మంది విద్యార్థులకు బ్యాగ్స్ , నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి మేడం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులకు అవసరమైన బ్యాగులు %శ్రీ%,నోట్ బుక్స్, పెన్నులు , పలకలు అందజేయడం అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు వారు ఇచ్చిన మెటీరియల్ నీ సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రేస్ స్వచ్ఛంద సంస్థ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ , ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి నగేష్, ఏ ప్రియాంక, ఎస్.కె పాష , డి శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రావు, డి కిషన్ నాయక్, జి రాములు, కే రమేష్, జే శ్రీను, ఉపాధ్యాయులు రాగిరి చంద్రశేఖర్, చింతల సురేష్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు , ఎంఆర్పి సిబ్బంది ప్రవీణ్, శ్రీ కవిత, షారుణ్, మహేష్ పాల్గొన్నారు.



# బోనమెత్తిన వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు

**ఇనుగుర్తి, ఆగస్టు 05, మేజర్ న్యూస్ (సూర్య):**



ఇనుగుర్తి మండల కేంద్రంలోని వాగ్దేవి కాన్సెప్ట్ పాఠశాలలోని విద్యార్థులు ఇనుగుర్తి మండల కేంద్రంలో బుధవారం జరగబోయే బోనాల పండుగకు ముందస్తుగా మంగళవారం ఆ పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ వాళ్ళ వయసును సైతం లెక్కచేయకుండా బోనం ఎత్తుకొని పూనకాలతో నృత్యాలు చేస్తూ మగ పిల్లలు పోతరాజు వేషాలతో అనేక విన్యాసాలు చేస్తూ చూపరులను ఆకట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలు, కట్టుబాట్లు బోనాల పండుగ వెనుక ఉన్నటువంటి పరమార్థం బోనాల ప్రసక్తిని అమ్మ వారికు ఉపయోగించే వస్తువులు సైన్స్ పరంగా మానవాళికి ఏ విధంగా మేలు చేస్తాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, అప్సర, నవ్య, రజిని, షాహీన్, సులోచన మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మోడల్ కళాశాలలో మాక్ ఎన్నికలు

**చిట్యాల, ఆగస్టు 5 మేజర్ న్యూస్:**

మండలంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో ప్రిన్సి పాల్ మేకల రమేష్ సమక్షంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మాక్ ఎన్నికలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ క్రమశిక్షణ నాణ్యత విలువలు ఉపయోగపడతాయన్నారు . విద్యార్థులలో మాక్ ఎన్నికలు నిర్వహించడంతో వారికి ఎన్నికలపై స్పష్టత వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

